ప్రజాశక్తి
చిత్తూరు
శుక్రవారం
జనవరి-05
2018
పేజీలు -12



చింతా ఇంట్లో కాపు ఉద్యమ నేత ముద్రగడ

కాంగ్రెస్ వైపు ముద్రగడ అడుగులు?

తిరుపతిలో చింతాతో రహస్య భేటి

(వార్త మెయిన్‌లో..)

జన్మభూమి 'పసుపు' మయం

ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన ఐదోవిడత 'జన్మభూమి- మా వూరు' కార్యక్రమం తెలుగుదేశం పార్టీ ప్రచారసభగా మారిపోతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలకు భిన్నంగా అధికారులను వదిలి వేదికపై నాయకులకే పెద్దపీట వేస్తున్నారు. మరోవైపు సమస్యలను వివరించడానికి వచ్చిన మహిళలను, విపక్షాలను గొంతెత్తనీయకుండా సభలోనే ప్రజాప్రతినిధులు చిటపటలాడుతున్నారు. మరోవైపు మంత్రి హాజరయ్యే జన్మభూమి సభకు హాజరుకాకుంటే కళాశాలలోనికి వెళ్లనీయబోమంటూ మదనపల్లిలో ఏకంగా గేట్లకు తాళాలేయడం అధికార పార్టీ తీరుకు నిదర్శనమని ప్రజాసంఘాలు, ప్రతిపక్షాలు ఏకరువు పెడుతుండటం గమనార్హం.

వేదికపై టిడిపి నాయకులకే పెద్దపీట
విపక్షాలను మాట్లాడనీకుండా ఎంఎల్ఎ చిటపటలు
తిరుపతిలో మహిళల పట్ల దురుసు ప్రవర్తన
తిరుపతి రూరల్‌లో ప్రజాప్రతినిధుల బహిష్కరణ
యాజమాన్య తీరు నిరసిస్తూ బిటి కళాశాల విద్యార్థుల నిరసన

ప్రజాశక్తి- తిరుపతి సిటీ ప్రతినిధి

పక్క ఫోటోను చూశారా...ఇది తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ 33 వార్డులోని స్కావెంజర్స్ కాలనీలో నిర్వహించిన జన్మభూమి సభలోనిది. వేదికపై కమిషనర్ హరికిరణ్, ఎమ్మెల్యే సుగుణమ్మ, తుడా ఛైర్మన్‌తో పాటు ఆశీనులైన వారందరూ తెలుగుదేశం పార్టీ నాయకులే. ఓ వైపు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే జన్మభూమి కార్యక్రమంలో ప్రోటోకాల్ ప్రకారం అధికారులు, ప్రజాప్రతినిధులు మినహా ఎవరూ వేదికపై ఉండరాదని చెబుతున్నారు. అయితే దానికి భిన్నంగా అధికారులకూ సీటు లేకుండా కొలువుదీరుతున్నారు. ఇలా జన్మభూమి కార్యక్రమ నిర్వహణా బాధ్యతల్ని చూస్తున్న హేబిటేషన్ అధికారికీ కూర్చోవడానికి సీటు లేకపోవడంతో నాయకుల వెనుక నిల్చుకోవాల్సి వస్తోంది. ఈ సభను చూసిన ప్రతి ఒక్కరికీ ఇది ప్రభుత్వం నిర్వహించే అధికారిక జన్మభూమి కార్యక్రమమా? లేక తెలుగుదేశం పార్టీ ప్రచార సభా అనే సందేహం కలుగుతుండటం గమనార్హం.



స్కావెంజర్స్ కాలనీ సమస్యలపై ప్రశ్నిస్తున్న కందారపు మురళి


ఎమ్మెల్యే తీరుపై తీవ్ర విమర్శలు

మహిళా ఎమ్మెల్యే అయి ఉండీ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన స్త్రీల పట్ల తిరుపతి ఎమ్మెల్యే దురుసుగా వ్యవహరించడం తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. కార్పొరేషన్ పరిధిలోని మూడో డివిజన్ పార్వతీపురంలో నిర్వహించిన సభలో సుగుణమ్మ తీరుపై మహిళలు, మహిళా సంఘం నాయకురాలు ఆర్ లక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డివైడర్ సమస్యను చెప్పుకునేందుకు వెళ్లిన నేపథ్యంలోనూ గంటల తరబడీ నిరీక్షించేలా నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా మాజీ ఎమ్మెల్యే వెంకటరమణ శైలికి భిన్నంగా సుగుణమ్మ వ్యవహారశైలి ఉందంటూ కొర్లగుంటవాసులు మండిపడుతున్నారు. 4 లో



విద్యార్థులకు నచ్చజెబుతున్న పోలీసులు

'సంబంధం' వద్దు!



- శ్రీకాళహస్తి ప్రధానార్చక వివాదం
- హైకోర్టులో వ్యాజ్యం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రధానార్చక వివాదం కొనసాగుతోంది. ప్రస్తుతం ప్రధానార్చకుడిగా పనిచేస్తున్న సంబంధం గురుకుల్ అనర్హుడంటూ కొందరు ఆలయ అర్చకులు హైకోర్టులో వ్యాజ్యం వేశారు. ఆయనకు స్థానికత లేదనీ, అర్చక విద్యపైనా అనుమానాలున్నాయని ఆరోపిస్తున్నారు. అగోర శివాచార్య శైవ దీక్ష తీసుకున్న భరద్వాజ గోత్రికులు మాత్రమే ఆలయ ప్రధానార్చకులుగా కొనసాగేందుకు అర్హులన్న వాదం వినబడుతోంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో పనిచేసే ప్రధాన అర్చుకుడికి విశిష్ట గుర్తింపు ఉంటుంది. ఎందుకంటే వాయులింగేశ్వరుడి లింగానికి అభిషేకించే భాగ్యం ఆయనొక్కరికే దక్కుతుంది. తరతరాలుగా ఆ భాగ్యాన్ని భరద్వాజ గోత్రికులు అనుసరిస్తూ ఆనవాయితీని కొనసాగిస్తున్నారు. ఆలయ ప్రధానార్చకుడిగా కొనసాగాలంటే కొన్ని అర్హతలు తప్పకుండా ఉండాలని సీనియర్ అర్చకులు చెబుతున్నారు. అర్చక విద్యతో పాటు, స్థానికత, మంత్రోచ్ఛరణ, ఆగమశాస్త్రం, శ్రీకాళహస్తీశ్వరాలయంపై పట్టు, ప్రవేశ, వర, ప్రవర పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉండాలి. ఇన్ని అర్హతలున్న అర్చకులలో కమిటీని వేసి సీనియర్ అర్చకులకు ప్రధానార్చక పోస్టును ఇస్తారు. అయితే ఇన్ని అర్హతలు 'సంబంధం గురుకుల్'లో లేవని కొందరు ఆలయ అర్చకులు ఆరోపిస్తున్నారు. ఆలయ అధికారులను ప్రసన్నం చేసుకుని కోర్టు ద్వారా ప్రధాన అర్చక పోస్టుకు ఉత్తర్వులు తెచ్చుకున్నారని విమర్శలు చేస్తున్నారు. దీనికి ప్రతిగా భరద్వాజ గోత్రికులు హైకోర్టులో వ్యాజ్యం వేశారు. అయితే దీనిపై విచారణ జరుగుతోంది. 4 లో

శ్రీసిటీలో 'సిమ్స్' ఆస్పత్రి

కలెక్టర్, ఎస్‌పి సమక్షంలో ఒప్పందం



శ్రీసిటి ఎమ్‌డితో కలెక్టర్, ఎస్‌పిలు

ప్రజాశక్తి - తిరుపతి ప్రతినిధి, వరదయ్యపాలెం

చెన్నయ్‌కి చెందిన ఎస్ఆర్ఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (సిమ్స్) సంస్థకు చెందిన ప్రత్యేక మెడికల్ కేర్ సెంటర్ శ్రీసిటీలో ఏర్పాటు కానుంది. ఇందుకు సంబంధించి గురువారం కలెక్టర్ ప్రద్యుమ్న, ఎస్‌పి రాజశేఖర్‌బాబు సమక్షంలో శ్రీసిడి ఎమ్‌డి రాజశేఖరబాబు సమక్షంలో ఆస్పత్రి వైస్ ప్రెసిడెంట్ రాజు శివస్వామి లాంఛనంగా అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రద్యుమ్న మాట్లాడుతూ శ్రీసిటి చుట్టుపక్కల ఉన్న వరదయ్యపాలెం, సత్యవేడు మండలాల్లోని గ్రామాల్లో ఇటీవల కాలంలో డెంగ్యూ జ్వరాల బారిన పడి చాలా మంది పేదలు ఇబ్బందులు పడ్డారని, కొంతమంది మృత్యువాత పడ్డారని, వారికి శ్రీసిటి ఆస్పత్రి మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ ప్రద్యుమ్న కోరారు. సత్యవేడు మండలం చిన్నపాండూరులో అపోలో టైర్స్ పరిశ్రమకు త్వరలో సిఎం శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లను గురువారం కలెక్టర్ ప్రద్యుమ్న, ఎస్‌పి రాజశేఖర్‌బాబు పరిశీలించారు. అనంతరం వచ్చే మార్గంలో శ్రీసిటిలోని చెన్నయ్ ఎస్ఆర్ఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (సిమ్స్)ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో మెరుగైన వైద్యపరీక్షలు, వివిధ విభాగాల నిపుణులు ఉన్న నేపథ్యంలో డెంగ్యూ, టైఫాయిడ్ ఇతరత్రా జ్వరాలకు పాల్పడే రోగులకు సూపర్‌స్పెషాలిటీ వైద్యం అందించాలని కోరారు. యాక్సిడెంట్ కేసులు కూడా తీసుకోవాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈనెల 9న 260 ఎకరాల విస్తీర్ణంలో 1200 కోట్ల పెట్టుబడులతో అపోలో టైర్స్ ఫ్యాక్టరీకి శంకుస్థాపనను సిఎం చేతుల మీదుగా చేయనున్నట్లు చెప్పారు. 600 మందికి ప్రత్యక్షంగా, మరో 600 మందికి పరోక్షంగా ఉపాధి కల్పించనున్నట్లు చెప్పారు. శ్రీసిటి ఎండి రవీంద్రసన్నారెడ్డితో వివిధ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ నిషాంత్‌కుమార్ ఉన్నారు.

23న స్కీమ్ వర్కర్ల దేశవ్యాప్త సమ్మె

4 లో

రూ. 400 కోట్లతో తిరుపతి రైల్వే స్టేషన్ అభివృద్ధి

12 లో

ఆదరణ ఏదీ.. ఆదరించేవారేరీ..?

సెంటర్‌స్ప్రెడ్‌లో..

ప్రభుత్వానికి అండగా ఉందాం

ఎంఎల్ఎ సత్యప్రభ

చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల అమలుకు చేయూత నివ్వాలని ఎంఎల్ఎ సత్యప్రభ సూచించారు. గురువారం అనుపల్లి, 189 కొత్తపల్లి, ప్రశాంత్‌నగర్, మాపాక్షిలో నిర్వహించిన జన్మభూమి సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. చంద్రన్న బీమా పథకం ద్వారా పేదలకు ఆసరా కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అర్హులకు చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జన్మభూమిలో వచ్చే ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరిష్కరించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో నగర మేయర్ హేమలత, డిప్యూటీ మేయర్ సుబ్రమణ్యం, కమిషనర్ బాలసుబ్రమణ్యం, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

పెనుమూరు: పేద ప్రజల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి హరిబాబు నాయుడు, జడ్‌పిటిసి రుద్రయ్య నాయుడు పేర్కొన్నారు. మండలంలోని మూపి రెడ్డి పల్లె, కావూరి వారి పల్లె, సామిపల్లెలో గురువారం జన్మభూమి, మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను పేద ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ మోహన్ నాయుడు, జిల్లా మహిళా కార్యవర్గ ప్రధాన కార్యదర్శి అరుణ, సర్పంచులు యోగానంద చౌదరి, భాస్కర్ నాయుడు, ఎంపిడిఓ పార్వతమ్మ, తహశీల్దార్ రవి, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో 416 అర్జీలు

పాకాల: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పింఛన్, రేషన్‌కార్డులు, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 416 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ బాబురాజేంద్రప్రసాద్ తెలిపారు. గురువారం మండలంలోని ఇరంగారిపల్లి, పంటపల్లె, సామిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ క్రిష్ణకిషోర్, సర్పంచ్ ఆదిలక్ష్మమ్మ, దామోదరం, భాగ్యలక్ష్మి, టిడిపి నాయకులు, వివిధ శాఖల అధికారులు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

చింతామోహన్‌తో ముద్రగడ భేటి

ప్రజాశక్తి-తిరుపతి సిటి

కేంద్ర మాజీ మంత్రి డాక్టరు చింతామోహన్‌తో కాపు నేత ముద్రగడ పద్మనాభం గురువారం భేటి అయ్యారు. చింతామోహన్‌ని కలిసిన అనంతరం ముద్రగడ విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన చిన్నపాటి కానుకతో కాపులకు కడుపు నిండడం లేదని, దీంతో కాపుల ఉద్యమం ఆగదని చెప్పారు. కాపులు తహశీల్దారు కార్యాలయానికి వెళ్లి బిసి సర్టిఫికెట్లు తీసుకున్నప్పుడే అసలైన పండుగన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీ అమలు చేసేందుకు మార్చి 31ని డెడ్‌లైన్‌గా పెడుతున్నట్లు వెల్లడించారు. హామీలు అమలు చేయకుంటే మళ్లీ పోరాటం చేపడతామన్నారు. కాపు ఉద్యమానికి రాని వారిని బలవంతం పెట్టాల్సిన అవసరం తనకు లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. పవన్‌కల్యాణ్‌ను తాను ఎపుడూ చూడలేదని, ఆయన తనను కలవలేదని, ఆయనెవరో తనకు తెలియదని మరో ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తిరుపతి సిటి: దక్షిణ భారత హిందీ ప్రచార సభ నిర్వహించిన రాష్ట్రభాష ప్రావీణ్య పరీక్షల్లో శ్రీవిద్యానికేతన్ ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని ఆ స్కూల్ కరస్పాండెంట్ నీరజా శ్రీనివాస్ తెలిపారు. స్థానిక సత్యనారాయణపురంలోని ఆ స్కూల్ ప్రాంగణంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు గురువారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా స్కూల్ విద్యార్థులు మయూరి, రిషిత, యఫ్రా యాస్మిన్‌లు విశారద స్థాయిలో ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు సుజాత, సాజిత, పాల్గొన్నారు.

ఉదయ్‌బాబుకు డాక్టరేట్

ప్రజాశక్తి-తిరుపతి సిటి: ఎస్‌వియు డిపార్టుమెంట్ ఆఫ్ జియోగ్రఫీ పరిశోధక విద్యార్థి ఎ.ఉదయ్ బాబుకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొఫెసరు కె.కృష్ణయ్య పర్యవేక్షణలో 'పాటెరన్ ఆఫ్ అర్బనైజేషన్ ఇన్ రాయలసీమ రీజన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ : ఏ స్పాటియో–టెంపోరల్ పెర్స్పెక్టీవ్' అనే అంశంపై పరిశోధన పత్రం సమర్పించినందుకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పేర్కొన్నారు.

మరుగదొడ్లు నిర్మించకుంటే ఇతర పథకాలు వర్తించవు : జేసీ గిరీషా



రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న జాయింట్ కలెక్టర్

పుత్తూరు టౌన్ : గ్రామంలో మరుగుదొడ్లు నిర్మాణం చేసుకోకపోతే ప్రభుత్వ పథకాలు అందవని జిల్లా జాయింట్ కలెక్టర్ గిరీషా పేర్కొన్నారు. రూరల్ మండలంలో గొల్లపల్లి గ్రామం 5వ విడత జన్మభూమి, మా ఊరు కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు గంజిమాధవయ్య, ఎంపిడిఓ నిర్మలాదేవి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా ఎమ్మెల్సీ గాలిముద్దుకృష్ణమ నాయుడు, జాయింట్ కలెక్టర్ గిరీషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరీషా మాట్లాడుతూ ప్రతి గ్రామాన్నీ ఒడిఎఫ్ గ్రామంగా చేయడమే లక్ష్యమన్నారు. గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత పాటించకుంటే రోగాలు రావని, 1100 నంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు ఏవైనా ఉంటే ఫిర్యాదు చేయాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ గొల్లపల్లి దళితులకు వేణుగోపాల సాగర్ లో 1700 ఎకారాల భూములు కోల్పోయిన రైతులకు ఇంత వరకు పరిహారం చేయలేదని, రోడ్లు లేకుండా, కాలువలు లేకుండా ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు. అనంతరం చంద్రన్న కానుకలు, కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు కరుణాయాదవ్, సర్పంచ్, మునస్వామి రెడ్డి, నూకల కృష్ణయ్య, వెలుగు సిపియం మునెయ్య, వ్యవసాయాధికారి లక్ష్మీ పాల్గొన్నారు.

ఫార్మా-డి పట్టభద్రులకు న్యాయం చేయాలి

నేటి నుంచి ఆమరణ నిరాహారదీక్ష

ప్రజాశక్తి-తిరుపతి సిటి

డాక్టర్ ఆఫ్ పార్మశీ(పార్మా–డి) కోర్సు పూర్తి చేసిన పట్టభద్రులకు న్యాయం చేయాలని డాక్టర్ ఆఫ్ ఫార్మశీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ డిమాండు చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 6 సంవత్సరాల డాక్టర్ ఆఫ్ ఫార్మశీ కోర్సును కేంద్ర ప్రభుత్వం 2008లో ప్రవేశపెట్టిందన్నారు. 2014లో కోర్సు పూర్తి చేసుకుని 300మంది పట్టభద్రులయ్యారని, అప్పటి నుంచి ప్రతి ఏడాది వేలాది మంది విద్యార్థులు కోర్సు పూర్తి చేసుకుని వస్తున్న వారికి ప్లేస్‌మెంట్ కల్పిండచంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. గత 9 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో రిలే నిరాహారదీక్ష చేస్తున్నా అధికార పక్షంగాని, ప్రతిపక్షాలు గానీ స్పందిచడం లేదని, ఆసుపత్రుల అభివృద్ధికి నడుంకట్టామని చెబుతున్న రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టరు కామినేని శ్రీనివాస్ కూడా స్పందించకపోవడం శోచనీయమన్నారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాడతామని, ఆత్మహత్యలు చేసుకోవడం తప్ప తమకు వేరే ప్రత్యామ్నాయం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు శుక్రవారం నుంచి తిరుపతిలో ఆమరణ నిరాహారదీక్షకు పూనుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు హేమంత్‌కుమార్, హరికృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు సురేంద్ర, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయండి




యువత సమావేశంలో మాట్లాడుతున్న పవన్‌కుమార్ రెడ్డి

ప్రజాశక్తి-రామచంద్రాపురం

వైఎస్ జగన్ పాదయాత్రను జయప్రదం చేద్దామని మండల యువత అధ్యక్షులు పుష్పకాంత్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సి.రామాపురం పంచాయతీ ఎస్‌పిఎం కల్యాణ మండపం నందు వైసిపి యువత ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువత అధ్యక్షులు మాట్లాడుతూ మండలానికి పాదయాత్రగా రానున్న జగన్‌కు 23 పంచాయతీలలోని యువకులందరూ కలిసి ఘన స్వాగతం పలకాలన్నారు. 2019లో జరగనున్న ఎన్నికలలో రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో జగన్ గెలుస్తారన్నారు. కార్యక్రమంలో పవన్ కుమార్ రెడ్డి, సర్పంచ్ రామబద్రయ్య, కిరణ్, మణి, రమణ, రెడ్డెప్ప, పృధ్వీ, సురేంద్ర, వెంకటేష్, సాయి, లిఖిత, ఆ పార్టీ యువత పాల్గొన్నారు.

పేదల అభివృద్ధికే జన్మభూమి

వెదురుకుప్పం : పేదల అభివృద్ధి కోసమే తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని, కృషి చేస్తుందని మండల టిడిపి అధ్యక్షులు సింగం నాగరాజరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఇనాం కొత్తురు, గొడుగుచింత గ్రామ పంచాయతీలలో గురువారం జన్మభూమి, మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. గొడుగుచింత గ్రామానికి రాజశేఖర్ రెడ్డి, ఇనాం కొత్తురు గ్రామానికి రెవెన్యూ అధికారి భారతి వ్యవహరించారు. ఇనాం కొత్తూరు గ్రామ సభలో నాగరాజ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదల అభ్యున్నతి కోసమే ఏర్పడిందని, వారి కోసమే కృషి చేస్తుందని, సంక్షేమ కార్యక్రమాలకు లబ్ధిదారులకు అందేవిధంగా చూడాలని తెలిపారు. అనంతరం ఎసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు తహశీల్దార్ భారతి సీమంతం చేశారు. అదే విధంగా ప్రభుత్వ భవనాల అభివృద్ధికి సహాయపడిన పలువురి దాతలకు సభ వేదికలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు , పంచాయతీ రాజ్ ఎఇ నాగేంద్ర, ప్రజాప్రతినిధులు, పచ్చికాపలం ప్రాథమిక ఛైర్మన్ ఈశ్వరరెడ్డి, భీమా శంఖర్ రెడ్డి, విశ్వనాథం, మునిరత్నం రెడ్డి, ఢీల్లి, పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతం చేస్తున్న దృశ్యం

తిరుపతిలో హైకోర్టు ఏర్పాటుకు కృషి

ప్రజాశక్తి-తిరుపతి సిటి: రాష్ట్ర హైకోర్టును తిరుపతిలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి డిమాండు చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హైకోర్టును తిరుపతిలో ఏర్పాటు చేయాలని అనేక సంవత్సరాలుగా పోరాటాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. పాలకులు వాటిని పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ సమావేశంలో యారపల్లి గోపి, మోహన్‌రెడ్డి, దేవకుమార్ పాల్గొన్నారు.

మందకృష్ణ అరెస్టు దారుణం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తెలంగాణలో కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు వర్గీకరణ చేపట్టాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆందోళన కార్యక్రమాన్ని చేపడితే అతనిపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేయడం దారుణమని ఆ సంఘం జాతీయ అధికార ప్రతినిధి ఈశ్వరయ్యమాదిగ తెలిపారు. ఈ సమావేశంలో మునిరాజుమాదిగ, గోపిమాదగ, తదితరులు పాల్గొన్నారు.

11న డిఎస్‌సి విద్యార్థులకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ప్రముఖ విద్యావేత్త, సబ్జెక్ట్ నిపుణులు కెఎస్.లక్ష్మణరావు నేతృత్వంలో డివైఎఫ్ఐ, యుటిఎఫ్ ఆద్వర్యంలో ఈ నెల 11న టెట్, డిఎస్‌సి అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జయచంద్ర, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముత్యాలరెడ్డి తెలిపారు. ఉచిత మోడల్ శిక్షణా తరగతుల గోడపత్రికను గురువారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతుల్లో అన్ని సబ్జెక్టలకు సంబంధించిన నిపుణులు హాజరవుతున్నారని, తరగతులకు హాజరైన అభ్యర్థులకు 300 పేజీల సైకాలజీ మెటీరీయల్ ఉచితంగా అందజేస్తామన్నారు. ఇందులో పాల్గొనే అభ్యర్థులు 30 రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలన్నారు. స్థానిక రామతులసి కల్యాణమండపంలో ఉదయం జరిగే శిక్షణకు హాజరుకావాలని కోరారు. వివరాలకు 9491311169, 9701858046 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సందీప్, నగర కార్యదర్శి కె.సుమన్, జిల్లాఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.నరేంద్ర, యుటిఎఫ్ సహ అధ్యక్షురాలు డి.నిర్మల, దండు రామచంద్ర పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమానికే జన్మభూమి

జడ్‌పి ఛైర్‌పర్సన్ గీర్వాణి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పి ఛైర్‌పర్సన్

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు

రాష్ట్ర ప్రజల సంక్షేమానికే జన్మభూమి, మా ఊరు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జడ్‌పి ఛైర్‌పర్సన్ గీర్వాణి అన్నారు. గురువారం మండలంలోని అగరమంగళం పంచాయతీలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో జడ్‌పి ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రాష్ట్ర ప్రజలు ఆదరణ చూపాలన్నారు. అనేక సంక్షేమ పథకాలు పెట్టి పేద ప్రజలకు చేయూత నిచ్చిన ఘనత ముఖ్యమంత్రికే చెందుతుందన్నారు. నూతన పింఛన్లు, రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరిక్రిష్ణ, మండల టిడిపి అధ్యక్షులు దేవసుందరం, మాజీ జడ్‌పిటిసి వెంకటేష్, జిల్లా రైతు అధ్యక్షుడు మనోహర్‌నాయుడు, అధికారులు శైలా, సుశీల, ఎస్ఐ రాజశేఖర్, సర్పంచ్ ప్రకాష్‌రెడ్డి, ప్రత్యేకాధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: ప్రజల కోసమే జన్మభూమి నిర్వహిస్తున్నట్లు జడ్‌పిటిసి కళావతి అన్నారు. గురువారం మండలంలోని బొమ్మాయిపల్లి, సదకుప్పం, శెట్టేరి, తుంపాయనపల్లి గ్రామాల్లో ప్రత్యేకాధికారి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో జన్మభూమి నిర్వహించారు. బోమ్మాయిపల్లి గ్రామ సభలో రైతులు రుణమాఫీ కాలేదని సమావేశంలో రుణమాఫీ అయినట్లు చెపుతున్నారని బ్యాంకుల వద్దకు వెళ్లితే రుణమాఫీ కావడం లేదని నిలదీశారు. అలాగే నూతనంగా రుణాలు మంజూరు చేయడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుచిత్ర, ఎంపిడిఒ దయానంద్, తహశీల్దార్ మురళి, వివిధ శాఖల మండలాధికారులు, సర్పంచ్‌లు నీరజాక్షులుగౌడు, రమాదేవి, సర్ణలత, నాయకులు థామస్, మహేంద్ర పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులేవి..!

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్

రూరల్ మండలంలోని రామకృష్ణపురం గ్రామ పంచాయతీ పరిధిలో సదాశివ ఎస్‌టి కాలనీవాసులకు నిత్యవసర సరుకులు సకాలంలో ఇవ్వడం లేదని గ్రామస్తులు జాయింట్ కలెక్టర్ గిరిషాను కోరారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్, తహశీల్దార్‌తో మాట్లాడి ప్రజల వద్దకే వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం తహశీల్దార్, డీలర్ మాట్లాడుతూ వెంటనే ఇవ్వడానికి ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశివ గ్రామస్తులు, తహశీల్దార్ , డీలర్, పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో రెండు ద్విచక్రవాహనాలు బోల్తా ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-రామసముద్రం: మండలంలోని మినికి సమీపంలోని బండ మలుపు వద్ద వూలపాడు పంచాయతీ నరసాపురం గ్రామానికి చెందిన నారాయణప్ప కుమారుడు వెంకటరమణ (45) ద్విచక్రవాహనంలో వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. దీన్ని గమనించిన స్థానికులు 108 వాహనానికి సమాచరం అందించి పుంగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు. అలాగే రామసముద్రం సబ్‌స్టేషన్ సమీపంలో కర్నాటక రాష్ట్రానికి చెందిన శశికుమార్ వూలపాడు గ్రామానికి వెళ్ళి తిరిగి వస్తుండగా టాటాఏస్ వాహనం ఢీ కొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు బాధితుని కుటుంబీకులకు తెలపడంతో హుటాహుటిన ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఇతని వివరాలు సంబంధిత పోలీసు స్టేషన్‌కు అందలేదని పోలీసు సిబ్బంది తెలిపారు.


మంత్రికి వినతిపత్రాన్ని ఇస్తున్న సిపిఎం నాయకులు గంగరాజు

సమస్యలపై మంత్రికి వినతి

ప్రజాశక్తి-కలికిరి: మండలంలోని గుట్టపాల్యం పంచాయతీలో గత జన్మభూమిలో ఇచ్చిన హామీలు ఇంత వరకు పరిష్కరించలేదని మంత్రి అమరనాథరెడ్డికి సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వాడ గంగరాజు వినతిపత్రం అందించారు. గత జన్మభూమిలో 500 అర్జీలు వచ్చాయని వీటిలో ఎన్ని పరిష్కచారో తమకు తెలియడం లేదని, ప్రజల సమస్యలు మాత్రం తీర్చలేదన్నారు. ముఖ్యంగా లబ్దిదారులను గుర్తించే పద్ధతిలో పారదర్శకత లేదన్నారు. అర్హులైన వారిని తొలగించే కమిటీగా జన్మభూమి ఉండటం దారుణమన్నారు. గుట్టపాల్యంలోని వైద్యకేంద్రంలో సిబ్బంది కొరతతో వైద్యశాల సక్రమంగా పని చేయడం లేదని, అధికారులు చొరవ తీసుకుని వైద్యాధికారులను నియమించాలని కోరారు. తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న జి.బర్నేపల్లె, కె.బర్నేపల్లె, ఎ.కొత్తపల్లెలకు జరికోన ప్రాజెక్టు పైపులైన్లు వేసి తాగునీరు అందించాలని కోరారు. గొర్రెల సోసైటీకి జిఓ నెంబర్ 63, 559 ప్రకారం రైతులకు 5 ఎరకాల స్థలాన్ని కేటాయించాలని అన్నారు. కౌలు రైతులకు రుణ అర్హత పత్రాలు ఇవ్వాలని మంత్రికి వినతి పత్రం అందించారు.

వాహనంతో సహా ఎర్రచందనం దుంగలు స్వాధీనం


పట్టుకున్న ఎర్రచందనం దుంగలతో అటవీశాఖాధికారులు

ప్రజాశక్తి-పుత్తూరు అర్బన్ : వాహనంతో సహా ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్న సంఘటన పుత్తూరు పట్టణంలో చోటుచేసుకుంది. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సుబ్రమణ్యం కథనం మేరకు... బుధవారం రాత్రి మండల పరిధిలోని గొల్లపల్లి వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా టిఎన్49ఎఫ్ 3435 అనే నంబరు కలిగిన టాటా సఫారీ కారు చెక్‌పోస్టు వద్ద ఆపకుండా పుత్తూరు మీదుగా వెళ్ళింది. అయితే చెక్‌పోస్టు వద్ద ఉన్న పారెస్టు సిబ్బంది రెంజ్ ఆఫీసర్‌కు సమాచారం ఇవ్వడంతో సెక్షన్ ఆఫీసర్ గంగాదరం తమ సిబ్బందితో పాటు పుత్తూరు నారాయణవనం బైపాస్ రోడ్డులో వాహనాన్ని అడ్డుకున్నారు. వాహనం ఆపడంతోటే అందులో ఉన్న డ్రైవర్ వాహనాన్ని వదలి పరారయ్యాడు. అనంతరం వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 14 ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు గుర్తించారు. వాహనంతో సహా ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

త్వరలోనే హంద్రీ-నీవా కాలువ పూర్తి చేస్తాం

ప్రజాశక్తి- మదనపల్లె రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందజేయం కోసం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ప్రవేశపెట్టిందని రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి అమరనాథరెడ్డి అన్నారు. గురువారం స్థానిక బెంగుళూరు రోడ్డులోని, బి.టికళాశాల గ్రౌండ్‌లో మున్సిపాలిటీ పరిధిలో 25, 26, 27వార్డుల సంబంధించి మున్సిపల్ ఛైర్మన్ కొడవలి శివప్రసాద్ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభ జరిగింది. మంత్రి మాట్లాడుతూ అమృతపథకం కింద రూ.30కోట్లతో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. రూ.72కోట్లతో ఎల్‌ఈడి లైట్లు ఏర్పాటు చేశామన్నారు. త్వరలోనే హంద్రీ-నీవా పూర్తి చేసి నీళ్ళు అందించడానికి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కృషి చేశామన్నారు. 2014 తర్వాత ఏర్పాటైన డ్వాక్రా సంఘాలకు ఏడాదికి రూ.10వేలు రివాల్వింగ్ ఫండ్ జమ చేస్తామని వడ్డీలేని రుణాలను అందిస్తామన్నారు. ఇప్పటికే కోటి 70లక్షలు జమ చేశామని తెలిపారు. మైనార్టీ మహిళలు, దుల్హాన్ పథకం కింద రూ.50వేలు కానుకగా ఇస్తున్నామని, ఉగాది తర్వాత చంద్రన్న పెళ్ళికానుక ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంఎల్‌సి దొరబాబు, సబ్‌కలెక్టర్ వెట్రీసెల్వి, జిల్లా టిడిపి అధ్యక్షులు నాని, మాజీ ఎంఎల్‌సి బి.నరేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంఎల్‌ఏలు దొమ్మలపాటి రమేష్, శోభాబాబూరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ భవానిప్రసాద్, టౌన్‌బ్యాంక్ ఛైర్మన్ విద్యాసాగర్, మార్కెట్‌యార్డు ఛైర్మన్ గుర్రప్పనాయుడు, రాష్ట్ర తెలుగుదేశం మీడియా అధికార ప్రతినిధి బొమ్మనచెరువు శ్రీరాములు, టిడిపి నాయకులు కామకోటిప్రసాద్‌రావు, మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.ఎ.మస్తాన్, టిడిపి నాయకులు ఆర్.బాబూరెడ్డి, బోడిపాటి శ్రీనివాసులు, రాందాస్‌చౌదరి, సీడ్స్ మల్లికార్జుననాయుడు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అమరనాథరెడ్డి


మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీ



ప్రజాశక్తి-కలకడ: జన్మభూమి-మన ఊరు కార్యక్రమంతో సమస్యలు పరిష్కారమవుతాయని ఎంపిపి శ్యామలా కాంతారావు, సింగిల్ విండో అధ్యక్షుడు పొత్తూరి ప్రభాకర్‌నాయుడు అన్నారు. గురువారం జన్మభుమి కార్యక్రమం 3వ రోజున మండలంలోని దొడ్డిపల్లి, దేవళపల్లి పంచాయతీలలో జరిగింది. ఎంపిడిఓ ధనలక్ష్మి, సర్పంచ్‌లు జనార్ధన్‌నాయుడు, సాలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి -మన ఊరు 5వ విడత కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలనే లక్ష్యంతో జన్మభూమి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్తులకు చంద్రన్న కానుకలను అందించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి తిరుపతి నాయుడు, కృపాకర్‌రెడ్డి, మద్దిపట్ల వెంకట్రమణనాయుడు, వెంకటరత్నం, డిటి నిర్మలాదేవి, ఎసిడిపిఓ సరస్వతి, అధికారులు పాల్గొన్నారు.

మన గెలుపు కుప్పం నుండే - జగన్

ప్రజాశక్తి-సదుం: రానున్న ఎన్నికల్లో మొదటిగా గెలుపు కుప్పం నియోజకవర్గం నుండి ప్రారంభం కావాలని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. 52వ రోజు ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా సదుం మండలం చింతమాకులపల్లె నుండి పాదయాత్ర ప్రారంభమై సర్పంచు మల్లికార్జున నాయుడుతో వైఎస్ జగన్ గ్రామ అభివృద్ధిపై ఆరా తీశారు.



ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలను జగన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కారేవాండ్లపల్లె మీదుగా చింతలవారిపల్లె, కసూరు మీదుగా కమ్మంవారిపల్లె పంచాయతీ పరిధిలోని బల్లావారిపల్లె, కురవపల్లెలో జగన్ బస చేస్తారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం నుండి రెండుసార్లు గెలిచి ముఖ్యమంత్రి అయినా బిసిలను అభివృద్ధి చేయడంలో విఫలయమ్యారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గం నుండి వేల సంఖ్యలో ప్రజలు జగన్ సంకల్పయాత్రలో పాల్గొని మద్దతు తెలిపారు. జన్మభూమికమిటీలతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని ఆయన ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు ఎంఎల్ఏ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, ప్రముఖులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

పంట తెగుళ్లపై అవగాహన

ప్రజాశక్తి-కలికిరి: మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వివిధ పంటల్లో రకరకాల తెగుల్లు విజృంభిస్తున్నాయని రైతులు అప్రమత్తమై తగు యాజమాన్య పద్ధతులు ముందస్తుగా పాటించినట్లయితే రైతులు మెరుగైన దిగుబడి సాధించవచ్చునని కెవికె కోఆర్డినేటర్ రాజశేఖర్‌నాయుడు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో కెవికె, ఏరువాక శాస్త్రవేత్తల బృందం గురువారం వాల్మీకిపురం, కలికిరి మండలాల్లో పర్యటించి రైతులకు పలు సూచనల, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరువాక శాస్త్రవేత్త బాలహుసేన్‌రెడ్డి, కెవికె శాస్త్రులు ప్రసన్నలక్ష్మీ, నాగిలక్ష్మీ, రైతులు పాల్గొన్నారు.

అపరిశుభ్రంగా ఉర్దూ పాఠశాల


ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్తాచెదారం

ప్రజాశక్తి-బి.కొత్తకోట: బి.కొత్తకోటలోని ఉర్దూ పాఠశాల ప్రాంగణంలో విపరీతమైన చెత్తాచెదారం పేరుకుపోయింది. పాఠశాల విద్యార్థులు పాఠశాల పక్కన పేరుకుపోయిన చెత్తవల్ల వచ్చే దుర్వాసనతో మధ్యాహ్న భోజనం సమయంలో భోజనం చేయలేకపోతున్నారు. అదేవిధంగా పేరుకుపోయిన చెత్తవల్ల చాలా మంది విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారన్నారని సిపిఐ బి.కొత్తకోట మండల కార్యదర్శి ఎస్.మహమ్మద్ ఖాసీం తెలిపారు. పసిపిల్లలు చదువుకునే పాఠశాల పరిసరాల్లో చాలా పరిశుభ్రత ఉండాలని పదేపదే ప్రభుత్వ ప్రకటనలు చేస్తున్నా ఆచరణలో అమలు జరగడం లేదన్నారు. స్థానిక ప్రజలు అనేకసార్లు పంచాయతీ కార్యాలయంకు వెళ్లి మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకపోయిందని వాపోయారు. ఈ సమస్యపై స్థానిక పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయకపోతే సిపిఐ పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎస్ఎం.ఖాసీం, కామ్రేడ్ బి.వేణుగోపాల్‌రెడ్డి, ఎం.అష్రఫ్ అలీ, ఎస్.సలీంబాషా, జి.రఘునాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-వాల్మీకిపురం: జన్మభూమి, మా-ఊరు కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల, పివిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల, తరిగొండ రోడ్డులోని ఆంధ్రప్రదేశ్ మైనార్టీ గురుకుల కళాశాల ఆధ్వర్యంలో గురువారం బహిరంగ మలమూత్ర విసర్జన నిషేదం, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల విద్యార్థులకు రెండు రోజులపాటు ఆరోగ్యము, సీజనల్ వ్యాధులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ జోసెఫ్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం కళాశాలలో బహుమతులను ప్రధానం చేస్తామన్నారు. ప్రతి గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకునేలా విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాధాక్రిష్ణ, మధనమోహన్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకటశివ, సుదర్శన్, మసూద్, నరసింహులు, విజయలక్ష్మి, నిర్మల, రాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

(మొదటి పేజీ తరువాయి)

జన్మభూమి 'పసుపు'మయం

అలాగే స్కావెంజర్స్ కాలనీలో నిర్వహించిన జన్మభూమి సభలోనూ ఎమ్మెల్యే సుగుణమ్మ పై విమర్శలు పెద్దఎత్తున వినిపించింది. ఇటీవల వరకు మృదుస్వభావిగా, కలుపుగోలుతనంగా వ్యవహరించిన ఎమ్మెల్యే ప్రస్తుతం ఎవరినీ గౌంతెత్తనీయకుండా చిటపటలాడుతోందంటూ పలువురు ధ్వజమెత్తారు. సుగుణమ్మ భర్త వెంకటరమణ ఎమ్మెల్యే ఉన్నప్పుడు అందరినీ ఆప్యాయంగా పలకరించేవారనీ, విపక్షాలకూ తగిన గౌరవం ఇస్తూ సమస్యలపై చర్చించేందుకు అవకాశం ఇచ్చేవారని, అయితే అనుభవలేమితో దానికి భిన్నంగా సుగుణమ్మ వ్యవహరిస్తోందంటూ సిపిఎం నేత కందారపు మురళి సభలోనే చురకలంటించడం గమనార్హం.

మంత్రి సభకు వెళ్లకుంటే విద్యార్థులకు అనుమతి లేదా?

మదనపల్లిలో నిర్వహించిన జన్మభూమి సభకు మంత్రి అమరనాథరెడ్డి హాజరయ్యారు. అయితే సభలో జనం లేరని, బిటి కళాశాలకు చెందిన విద్యార్థులను తీసుకురావాలని అధికారులు కళాశాల యాజమాన్యానికి హుకుం జారీ చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి సభకు వెళ్లని విద్యార్థులను లోనికి అనుమతించేది లేదంటూ కళాశాల గేట్లకు తాళం వేశారు. దీంతో యాజమాన్యం తీరును నిరసిస్తూ విద్యార్థులు రోడ్డెక్కారు. తమకు న్యాయం చేయాలంటూ ఆందోళన చేపట్టారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కానీయకుండా చూస్తామంటూ బిటి కళాశాల ఉన్నతాధికారులు విద్యార్థులను బతిమిలాడుకుని ఆందోళనను విరమించాల్సి వచ్చింది.

'సంబంధం' వద్దు!

ఆలయంతో 'సంబంధం' ఇలా..

తమిళనాడు రాష్ట్రం ఆర్కాడ్‌కు చెందిన సంబంధం గురుకుల్ వలస అర్చకుడిగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో చేరారు. ఆయన పూర్వీకులు ఇక్కడ పరిచారికత్వం చేయడంతో శ్రీకాళహస్తీశ్వరాలయంలో అర్చకుడిగా సులభంగానే అవకాశం దక్కించుకున్నారు. ఆలయంలోని పరివార దేవతలకు పూజలు చేసుకుంటూ పరిచారకుడిగా విధులు నిర్వర్తించాడు. గతంలో రాహు-కేతు పూజల్లో విశేష అనుభవం గడించారు. తనకున్న పరపతితో క్రమక్రమంగా ఆలయంలో పట్టు పెంచుకుని చివరకు ప్రధాన అర్చకుడయ్యారు. గత రెండేళ్లుగా సంబంధం గురుకుల్ ఆలయంలో ప్రధానార్చకుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే కార్తీకమాసం సందర్భంగా సంబంధం గురుకుల్ మంత్రోచ్చారణపై మాజీ శాఫ్ ఛైర్మన్ పీఆర్ మోహన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆయనకు అసలు మంత్రోచ్చారణే రాదని, భాష కూడా తెలియదని అలాంటి వారిని ఎలా ప్రధానార్చకుడిగా కొనసాగిస్తారంటూ ధ్వజమెత్తారు. ఇప్పుడున్న అర్చకుల్లో సంబంధం గురుకుల్ మాత్రమే సీనియర్ అని, పైగా ఆయనకు కోర్టు ఉత్తర్వులు ఉండటంతో ప్రధాన అర్చకత్వాన్ని ఇచ్చినట్లు ఆలయాధికారులు చెబుతుండటం గమనార్హం. సంబంధం గురుకులపై కోర్టులోనే తేల్చుకుంటామంటూ స్థానిక భరద్వాజ గోత్రికుల స్పష్టం చేస్తుండటం కొసమెరుపు.

వెంకన్నకు ద్విచక్రవాహనం విరాళం



ప్రజాశక్తి-తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయం ముందు టివిఎస్ మోటర్స్ కంపెనీ ప్రతినిధులు 2.50లక్షలు విలువజేసే ద్విచక్రవాహనాన్ని విరాళంగా అందజేశారు. శ్రీవారి ఆలయం ముందు మొదటి వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ డిప్యూటీ ఇవో కోదండరామారావు, ట్రాన్స్‌పోర్టు విభాగం డిఐ భాస్కర్‌నాయుడు లకు తాళాలను అందజేశారు. టివిఎస్ మోటార్స్ సంస్థ కొత్త వాహనాన్ని మార్కెట్‌లోకి విడుదల చేసిన ప్రతి సారీ అభివృద్ధి పథంలో కంపెనీ నడవాలని మొదటి వాహనాన్ని వెంకన్నకు సమర్పించడం ఆనవాయితీగా ఉందని కంపెనీ ప్రతినిధులు మీడియాకు తెలిపారు. ఆలయ ఓఎస్‌డి పాల శేషాద్రి ఇతర అర్చకులు పాల్గొన్నారు.

23న స్కీమ్ వర్కర్ల దేశవ్యాప్త సమ్మె

కార్మికులకు సిఐటియు- ఎఐటియుసి మద్దతు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ ప్రతినిధి:



కరపత్రాన్ని విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు

కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 23న దేశవ్యాప్త సమ్మెను నిర్వహిస్తున్నట్లు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్, స్కీం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శులు ఎస్ వాణిశ్రీ, నాగరాణిలు వెల్లడించారు. స్థానిక మధురానగర్‌లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లకు కనీస వేతనం 18వేల రూపాయలు ఇవ్వాలని, మూడువేలు పెన్షన్, పిఎఫ్, గ్రాట్యూటీ, వైద్య సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలకు 2018-19 బడ్జెట్‌లో నిధులు పెంచాలని కోరారు. పథకాల ప్రైవేటీకరణను ఆపాలన్నారు. పథకాలకు సరిపడా నిధులను కేటాయించి లక్ష్యాలను పూర్తి చేయాల్సిన ప్రభుత్వమే నిధుల్లో కోతపెడుతోందని వాపోయారు. పథకాలలో పనిచేసే ఉద్యోగులకు, కార్మికులకు భద్రత లేకుండా పోయిందని వాపోయారు. సెంట్రల్ మెర్జ్‌కు తీసుకువచ్చిన 3211 మెమోను రద్దుచేయాలన్నారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు.

సిఐటియు - ఎఐటియుసి మద్దతు

స్కీం వర్కర్లు 23 వ తేదీన చేపట్టనున్న సమ్మెకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కీం వర్కర్లకు కనీస వేతనాలు, పిఎఫ్, పెన్షన్, ఆరోగ్య సౌకర్యాలతో కూడిన సామాజిక భద్రత కల్పించకుండా ప్రభుత్వాలు వీరితో వెట్టిచాకిరీ చేయించుకుంటోందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ పథకాలన్నింటినీ ఇస్కాన్, వేదాంత, అక్షయపాత్ర లాంటి కార్పొరేట్ కంపెనీలు , స్వచ్ఛంద సంస్థలకు అప్పగించి చేతులు దులుపుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆఖరికి ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన కుప్పంలోనూ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రయివేటీకరణ చేస్తున్నారని, ఇప్పటికే దేశ వ్యాప్తంగా 4 వేల అంగన్‌వాడీ కేంద్రాలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించారని వాపోయారు. ఈ విలేకరుల సమావేశంలో ఎఐటియుసి నగర కార్యదర్శి ఎన్‌డి రవి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీరాములు పాల్గొన్నారు.

నిఘా కట్టుదిట్టం

1400 సిసి కెమెరాలు ఏర్పాటు

టిటిడి సివిఎస్ఒ ఆకే రవికృష్ణ

ప్రజాశక్తి-తిరుమల



తిరుమలలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యుత్తమ భద్రతా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని టిటిడి సివిఎస్ఒ ఆకే రవికృష్ణ తెలిపారు. తిరుమలలోని సివిఎస్ఒ క్యాంపు కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సివిఎస్‌వో మాట్లాడుతూ తిరుమలలో మొత్తం 1400 సిసి కెమెరాలతో పటిష్ఠమైన భద్రత కల్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకోసం నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (ఎన్ఎస్ఐసి) సహకారం తీసుకున్నట్లు చెప్పారు. మొదటి దశలో హైసెక్యూరిటీ జోన్ అయిన శ్రీవారి ఆలయం, పరకామణి, మాడ వీధుల్లో 280 సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. వీటిలో 175 ఫిక్స్‌డ్ కెమెరాలు, 87 పిటిజెడ్ కెమెరాలు, 18 ఫిక్స్‌డ్ బుల్లెట్ కెమెరాలు ఉన్నాయని తెలిపారు. సోమవారం నుంచి ఈ కెమెరాల ఏర్పాటు పనులు ప్రారంభమవుతాయన్నారు. వీటితోపాటు అగ్నిప్రమాదాలను గుర్తించేందుకు స్మోక్ డిటెక్టర్, అసాంఘిక శక్తులను గుర్తించేందుకు ఫేస్ రికగ్నిషన్, భక్తుల రద్దీని తెలుసుకునేందుకు క్రౌడ్ కంట్రోల్ కెమెరాలను వినియోగిస్తామన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సిసి కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తామన్నారు. అనంతరం శ్రీవారి ఆలయం ఎదురుగా సిసి కెమెరాల ఏర్పాటు పనులను సివిఎస్‌వో తనిఖీ చేశారు. ఈ సమావేశంలో విఎస్‌వోలు రవీంద్రారెడ్డి, సదాలక్ష్మి, ఎవిఎస్‌వో కూర్మారావు, సిఐ వెంకటరవి పాల్గొన్నారు.

భారత్ సమర్థ ఆర్థికశక్తిగా ఎదుగుతోంది : రెక్టార్ భాస్కర్

ప్రజాశక్తి - క్యాంపస్: భారతదేశం ప్రపంచంలో సమర్థ ఆర్థిక శక్తి గల దేశంగా ఎదుగుతుందని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య మచ్చా భాస్కర్ పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అనే అంశంపై అవగాహన కార్యక్రమం గురువారం వర్సిటీలోని ప్రకాశం భవనంలో జరిగింది. ఈ సందర్భంగా రెక్టార్ భాస్కర్ మాట్లాడుతూ దేశంలో ప్రధాని మోడి, రాష్ట్రంలో సిఎం చంద్రబాబు నాయుడు చేపట్టిన వివిధ ఆర్థిక సంస్కరణలు ప్రయోజనాలు అందిస్తున్నాయని వెల్లడించారు. దేశం ఆర్థిక రంగంలో పురోభివృద్ధి సాధిస్తుందని, ప్రపంచంలోని అగ్ర దేశాల సరసన నిలుస్తుందని పేర్కొన్నారు. దేశం అంతరిక్ష పరిశోధనల్లో అగ్రస్థానంలో ఉందన్నారు. ఒకేసారి 104 ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టిన ఖ్యాతి భారత్‌కే దక్కుతుందన్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలోను ప్రజల భాగస్వామ్యం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మబాన్ భారత్ అభియాన్ ప్రతినిధి ఎం. నారాయణ చార్యులు, ఎస్వీయూ విశ్రాంత అధ్యాపకుల సంఘం అధ్యక్షులు ఆచార్య ఏ. రంగారెడ్డి, ఆచార్య కృష్ణమ్మ, ఆచార్య సుబ్రమణ్యంరెడ్డి, వి.సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల ప్రస్తావన ఏది? : సిపిఐ

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: జన్మభూమిలో ప్రజా సమస్యల ప్రస్తావన లేదని సిపిఐ నగరకార్యదర్శి చిన్నం పెంచలయ్య విమర్శించారు. స్థానిక లెనిన్‌నగర్‌లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎంఎల్ఏ సుగుణమ్మ, తుడా ఛైర్మన్ నరసింహయాదవ్‌ను ఆయన ప్రశ్నించారు. జన్మభూమిని తూతూమంత్రంగా నిర్వహించి వెళ్లేందుకు సిద్ధమైన నాయకులను, అధికారులను ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో లెనిన్ నగర్ సిపిఐశాఖ నాయకులు బాబు, బాషా, కృష్ణ, సిపిఎం నగర కార్యదర్శి సుబ్రమణ్యం, రజనీకాంత్, చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమా...టిడిపి సభలా?

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి సభలు ప్రభుత్వానివా, టిడిపిసభలా అని జిల్లా వినియోగదారుల పరిరక్షణ సమితి అధ్యక్షులు డిఎంసి.బాస్కర్ గురువారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. కార్పొరేషన్ పరిధిలో నిర్వహిస్తున్న వార్డు సభల్లో టిడిపి నాయకులు హాజరై వారిగొప్పలు చెప్పుకుని వెళ్లిపోతున్నారని, ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జన్మభూమిలో ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే టిడిపి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

తుడా ఛైర్మన్‌ను కలిసిన కురబ కుల నాయకులు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుమల, తిరుపతి కురబకుల సేవా సంఘం నాయకులు తుడా ఛైర్మన్ నరసింహయాదవ్‌ను గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డికుమార్, వెంకటరమణ, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఇగ్నో దరఖాస్తులకు గడువు పెంపు

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లోని వివిధ కోర్సుల ప్రవేశానికి దరఖాస్తు గడువును జనవరి 31 వరకు పెంచినట్లు కోఆర్డినేటర్ ఆచార్య జి. సావిత్రి పేర్కొన్నారు. ఇగ్నో ద్వారా బికాం, బిఏ, బిఎస్సీ, బిసిఏ, బిఈడి, ఎంఫిల్, పిహెచ్‌డి కోర్సుల్లో ప్రవేశాలు పొందే అభ్యర్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 31లోపల ఇగ్నో వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజాశక్తి - క్యాంపస్: పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత శుభ్రతకు ప్రతి ఒక్కరూ అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి. దుర్గాభవాని పిలుపునిచ్చారు. గురువారం జన్మభూమి కార్యక్రమంలో భాగంలో మహిళా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని రెక్టార్ ఆచార్య ఉమా, రిజిస్ట్రార్ ఆచార్య మమతలతో కలిసి ప్రారంభించారు. ఈ ర్యాలీ మహిళా వర్సిటీ నుంచి ఎంఆర్ పల్లి పంచాయితీ వరకు సాగింది.

స్వచ్ఛాంధ్ర మిషన్‌లో : ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మహిళా వర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు చంద్రగిరి మండలంలోని ఎ.రంగంపేటలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణులు శివపార్వతి, రేణుక, నీరజా, ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు.

సేవకు...అవమానం!

ప్రజాశక్తి-తిరుమల: తిరుమలలో శ్రీవారి సేవకులకు సాక్షాత్తు వెంకన్న ఆలయంలోనే అవమానం జరిగింది. నెల్లూరుకు చెందిన సేవకుల బృందాన్ని ఆలయం నుండి మెడపట్టి గెంటిన ఘటనతో సేవకులు ఆందోళనకు దిగారు. శ్రీవారిసేవ నెల్లూరుకు చెందిన టీం లీడర్ జి. వెంకటరాజు వెల్లడించిన వివరాల మేరకు... గురువారం మధ్యాహ్నం 12గంటల సమయంలో నెల్లూరు, విశాఖ, విజయవాడకు చెందిన ఐదుగురు సేవకులతో టీం లీడర్ వెంకటరాజు బృందం ఆలయంలోకి వెళ్లారు. తన బృందానికి బంగారు వాకిలి చెంత విధులు నిర్వహించడానికి టిటిడి ఎపిఆర్‌ఓ విభాగం సెల్ విధులకు సంబంధించిన పాసులను జారీ చేసింది. ఆలయంలోకి వెళ్లిన వెంటనే అక్కడే విధులు నిర్వహిస్తున్న టిటిడి సన్నిధి సూపరింటెండెంట్ ఆగ్రహంతో సేవకుల్ని మెడపెట్టి గెంటారని, సేవకులు విధులకు హాజరుకాకుండా బహిష్కరించారు. ఆలయం వెలుపల మీడియాతో తమకు జరిగిన అవమానాన్ని వెల్లడించారు. దీంతో సంతృప్తి చెందని శ్రీవారి సేవకులు ఏపిఆర్‌ఓకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

ఆధారాలు లేవు : టిటిడి పిఆర్‌ఓ రవి

శ్రీవారి సేవకులపై టిటిడి సన్నిధి సూపరింటెండెంట్ మెడపట్టి గెంటారని ఫిర్యాదుచేశారని, అయితే తాను స్వయంగా సిసి టివిలో పరిశీలిస్తే అటువంటి దృశ్యాలు ఏవీ లేవని తెలిపారు.

గోవిందరాజుస్వామి ఆలయంలో జేఈవో తనిఖీలు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: టిటిడికి అనుబంధంగా ఉన్న గోవిందరాజుస్వామి ఆలయాన్ని తిరుపతి జేఈవో పోల భాస్కర్ గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న ధ్వజస్థంభాన్ని పరిశీలించి, ఆ స్థానంలో నూతన ధ్వజస్థంభాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పునరుద్ధరణ పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేఈవో వెంట టిటిడి చీఫ్ ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో వరలక్ష్మీ ఇతర అధికారులు పాల్గొన్నారు.

యువ మహోత్సవానికి దరఖాస్తులు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో 12వ తేదీన నిర్వహించే యువ మహోత్సవంలో పాల్గొనేందుకు యువత నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సెట్విన్ సిఈవో ఎస్.లక్ష్మీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. యువ మహోత్సవం సందర్భంగా 18 నుంచి 35 సంవత్సరాల వయస్సున్న యువతీ యువకులకు ముగ్గుల పోటీలు, గ్రామీణ క్రీడలు, వంటల పోటీలు, గాలిపటాలు ఎగుర వేయుట, ఫ్యాన్సీడ్రెస్సెస్, రూరల్‌సాహిత్య తదితర అంశాలపై పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇందులో పాల్గొనే వారు దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు సెట్విన్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

పేదరిక నిర్మూలనే ధ్యేయం

ప్రజాశక్తి-రామకుప్పం: రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలను అభివృద్ధి పరిచి పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందని టిడిపి మండల కన్వీనర్ ఆంజనేయరెడ్డి, జడ్పిటిసి మునస్వామి, వైస్ఎంపిపి భార్గవిచిన్నికృష్ణ తెలిపారు.మండల పరిధిలోని కొంగనపల్లి,చల్దిగానిపల్లి గ్రామాలలో గురువారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమంను నిర్వహించారు. రెస్కో వైస్‌చైర్మెన్ బాలాజీవి నాయక్, కామరాజ్‌నాయక్, సర్పంచ్ సురేష్ ,చలపతి, రామ్మూర్తి, రామక్రిష్ణప్ప, తాహశీల్దారు ఖాదర్‌షరీప్, ఎంపిడిఓ శివప్రసాద్ వివిధ మండలశాఖాదికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కుప్పం: గురువారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎంపిపి సాంబశివం మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నిరుపేదల కొరకు ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తున్నదని అర్హులైన కుటుంబాలకు సంక్షేమ పథకాలను అందించటానికి ప్రభుత్వ యంత్రాంగం మొత్తం గ్రామాలకే విచ్చేయటం జరిగిందని ఏదైనా సమస్యలు తెలియ జేసిన యెడల వెంటనే పరిష్కరిస్తామని ప్రజలకు భరోసా కల్పించారు.రెస్కో చైర్మెన్ మునిరత్నం,జడ్‌పిటిసి రాజ్‌కుమార్,సర్పంచ్ రామచంద్ర అన్ని శాఖల అదికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గంగవరం: మండలంలో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా హాజరుకావాలని మండల విద్యాశాఖాధికారిణి శాంతకుమారి తెలిపారు.గురువారం స్థానిక యంపిడిఓ



అధికారులతో మాట్లాడుతున్న ఓబులరాజు

కార్యాలయంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయా పాఠశాల పరిధిలో జరిగే జన్మభూమిలో హాజరై తమ శాఖ స్థితిగతులను సభకు వివరించాలన్నారు.అలాగే మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించి బహుమతులు అందించే దిశగా పనిచేయాలని కోరారు

ప్రజాశక్తి-పలమనేరు: పట్టణంలోని టికెసిప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో 5 విడత జన్మభూమి-మాఊరు పై అవగాహన ర్యాలీని గురువారం నిర్వహించారు. ముందుగా కళాశాల పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం పట్టణం లో ర్యాలీ చేస్తూ పరిసరాల పరిశుభ్రత,ఆరోగ్యం, సమాజం, భూగర్భజలాలుపరిరక్షణ,సంక్షేమం-సంతృప్తి,విద్యావికాసం తదితర అంశాలపై పురవీధుల్లో నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్‌మౌలా, అద్యాపకులు కమలాకర్, నాగేంద్ర, లోహిత్, కౌముది విద్యార్ధిని,విద్యార్థులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ

జనవరి రెండో తేదీ నుంచి జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో వచ్చిన ప్రతి ఆర్జీని పరిష్కరిస్తామని మండల ప్రత్యేకాధికారి విద్యాసాగర్ తెలిపారు. మండంలోని కాటూరు, విఎస్‌పురం గ్రామాలల్లో మూడు రోజు జన్మభూమి గ్రామ సభలు గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ మేథర్ చైర్మన్ మన్నం సుందరయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కన్నయ్యనాయుడు, ఎంపిడిఒ నరిసింహుమూర్తి, తహశీల్దార్ విజయసింహురెడ్డి, రాష్ట్ర బిసీ సంక్షేమ సంఘ కార్యదర్శి రమేష్‌యాదవ్, టిడిపి మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు, వీరరాఘవులు పాల్గొన్నారు.

ఆక్రమణదారుల నుంచి కాపాడండి

ప్రజాశక్తి-పలమనేరు: మున్సిపల్ పరిధిలోని 11 వార్డులో టిఎస్ అగ్రహారం ఎస్‌సి కాలనీకి చెందిన శ్మశాన స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి కాపాడి ప్రహరీ గోడను నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు ఓబులరాజు జన్మభూమి అధికారులను కోరారు.గురువారం టిఎస్ అగ్రహారంలో మున్సిపల్ రెవెన్యూఆఫీసర్ రసూల్‌ఖాన్ ఆద్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన పలు సమస్యలను అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు దృష్టికి తీసుకొచ్చారు.ఎన్టీఆర్ హయాంలో కట్టిన లెప్రసీ కాలనీ నేడు శిథిలావస్థకు చేరుకుందని వాటిని ఉచితంగా పునర్మించాలని కోరారు.అంగన్‌వాడీ సెంటర్‌కు మరుగుదొడ్లు నిర్మించి,ప్రహరీ గోడను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ పరిధిలో దోమల నివారణకు ఎక్కడా పాగింగ్ చేపట్టిన పాపానా పోలేదని సభ్యులు దృష్టికి తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణకార్యదర్శి గిరిధర్‌గుప్తా పాల్గొన్నారు.

ముద్రగడను కలిసిన ఇంటిమనోహర్



ముద్రగడను కలిసిన ఇంటిమనోహర్

ప్రజాశక్తి-పలమనేరు: కాపు సంఘం నాయకులు ముద్రగడ పద్మనాభంను వ్యక్తిగత పనుల మీద తిరుపతికి వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా గురువారం కలిసినట్లు పట్టణానికి చెందిన కాపునాయకులు ఇంటిమనోహర్ ఓ ప్రకటనలో తెలిపారు..ఈ సందర్భంగా జిల్లా నుంచి కాపు కార్పొరేషన్ ఉద్యమం ఉదృతంగా నిర్వహించడానికి కృషిచేసిన బలిజ సోదరులకు అభినందనలు తెలియజేశారన్నారు.త్వరలో పలమనేరుకు వస్తానని హామి ఇచ్చారని తెలిపారు.

ఉచిత శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-పలమనేరు: ఈ నెల 11న తిరుపతి లో ఐక్యఉపాధ్యాయ పెడరేషన్,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగే టెట్-డిఎస్‌సి అభ్యర్థులకు ఉచిత శిక్షణతరగతులను సద్వినియోగం చేసుకోవాలని సిపియం జిల్లాకార్యదర్శివర్గసభ్యులు ఓబులరాజు,పట్టణ కార్యదర్శి గిరిధర్‌గుప్తా పిలుపునిచ్చారు.గురువారం పట్టణంలో డిఎస్‌సి కోచింగ్ సెంటర్ వద్ద అందుకు సంబంధించిన కరపత్రాలు,వాల్‌పోస్టర్లను డిఎస్‌సి అభ్యర్థులచే విడుదల చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ విద్యావేత్త,సబెక్టు నిపుణులు కె.ఎస్.లక్ష్మణ్‌రావు,కుర్రా శ్రీనివాసులు,సోషియల్ సబెక్టు విశ్లేషకులు,వెంకటరావు,తెలుగు సబెక్టు విశ్లేషకులు వారి నేతృత్వంలో శిక్షణాతరగతులను నిర్వహిస్తున్నామని వారి ఇచ్చే విలువైన సలహాలు,సూచనలు తీసుకోవాలని కోరారు.రిజిస్ట్రేషన్ పీజు రూ.30 చెల్లించి 300 పేజీలు గల సైకాలజీ మెటీరియల్ ను ఉచితంగా పొందవచ్చునని తెలిపారు.రామతులసి కళ్యాణమండపం వేదికగా ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందని తెలిపారు.ఆసక్తిగలవారు 9494512874, 9491311169,9490825982,9701858046 గల నెంబర్లను సంప్రదించాలనికోరారు.

సిఎం పర్యటనను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-రామకుప్పం: ఈ నెల 9 న మండలం లో జన్మభూమి పర్యటనకు విచ్చేస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవం తం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంతో కృషి చేయాలని టిడిపి మండల కన్వీనర్ ఆంజనేయరెడ్డి కోరారు.గురువారం మండలంలో టిడిపి కార్యకర్తల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయరెడ్డి

నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెల్లాలని సూచించారు.రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి కార్యకర్త సైనికుడిలాగే పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఎం పిఏ మనోహర్,జడ్‌పిటిసి మునస్వామి, బాలాజీనాయక్, కామరాజ్‌నాయక్, పత్రనారాయణ ,గట్లప్పగౌడ్, బాలనాగరాజు,సుబ్రి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ సూపరింటెండెంట్ ధనపాల్ సస్పెండ్!

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఆలయ అన్నదాన పథకానికి సంబంధించిన నిధుల దుర్వినియోగంలో సూపరింటెండెంట్ ధనపాల్‌పై సస్పెన్షన్ వేటు పడినట్లు సమాచారం. ఆయనపై ఉన్న అభియోగం మేరకు ఆలయ ఈవో భ్రమరాంబ గురువారం రహస్య విచారణ చేపట్టగా నిధుల దుర్వినియోగం నిజమేనని తేలినట్టు తెలిసింది. అన్నదాన పథకం కౌంటర్ నుంచి మూడు దఫాలుగా ఆయన పెద్ద మొత్తంలో తీసుకుని తిరిగి ఇవ్వలేదన్నది అభియోగం. గతంలో కూడా ధనపాల్ రాహు-కేతు పూజల టిక్కెట్లు రుసుంను బ్యాంకులో చెల్లించకుండా తన సొంత అవసరాలకు వాడుకున్న సంఘటనలో ఒక నెలపాటు సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ క్రమంలో మరోమారు తిన్నింటి వాసాలు లెక్కెట్టడంతో ఆయనపై చర్యలు తీసుకున్నట్లు సమాచారం. అయితే ఈ విషయాన్ని ఆలయాధికారులు మాత్రం ధృవీకరించకపోవడం గమనార్హం. దీన్ని బట్టి చూస్తే శ్రీకాళహస్తీశ్వరాలయంలో 'దొరికినవాడు దొంగ..లేకుంటే దొర' అన్న చందాన నడుస్తోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పదే పదే తప్పులు చేస్తున్న సిబ్బంది పట్ల ఈవో ఎందుకింత ఉదాసీనతగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు సైతం వ్యక్తమవుతున్నాయి.

మరుగుదొడ్లును వేగవంతం చేయండి: జెసి-2

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలో పెండింగ్‌లో వున్న మరుగుదొడ్లను వేగవంతం చేసి ఓడిఎఫ్‌గా మార్చాలని జెసి-2 చంద్రమౌళి ప్రజలను కోరారు. గురువారం అప్పినపల్లి లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని వాటిని ఉపయోగించు కోవాలని కోరారు.అలాగే పెండింగ్ లో మరుగుదొడ్లను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు.అనంతరం చంద్రన్న భీమా కార్డులు,కానుకలను ,రేషన్‌కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సులోచనాశంకర్,సర్పంచ్ సురేష్,రామకృష్ణ,ఎంపిటిసి మధులత, స్థానిక నాయకులు భానుప్రతాప్‌రెడ్డి,ఎంపిపి మురళీకృష్ణ,క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే జీవితం ఆదర్శం

ప్రజాశక్తి-పలమనేరు: భావితరాల వారికి సావిత్రిబాయి జీవితం ఆదర్శనీయమని ఆమె అడుగుజాడలలో నడవాలని యుటిఎఫ్‌రాష్ట్రకార్యదర్శి ఎన్.సోమచంద్రారెడ్డి కోరారు.గురువారం పట్టణంలోని జిల్లాపరిషత్‌ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ డివిజన్ స్థాయి సావిత్రిబాయిపూలే 188వ జయంతి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిభాయి పెళ్లైన రోజుకి చదువులేని స్త్రీ అని తరువాత 54 పాఠశాలలను స్థాపించే విద్యావంతురాలైందని ఆమె భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా టీచర్‌గా ప్రసిద్ధిగాంచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుజాత,యుటిఎఫ్ మండలకార్యదర్శి వేమాచంద్రారెడ్డి.నాయకులు క్రిష్ణమూర్తి,గురుమూర్తిశెట్టి,నాగభూషణం,ఉమాపతినాయుడు,పురుషోత్తం,సురేష్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

భూ సమస్యలకు పరిష్కారమేది..?

ప్రజాశక్తి-నాగలాపురం

మూడో రోజు జన్మభూమి కార్యక్రమంలో మండలంలోని ప్రజా సమస్యలు, భూ సమస్యలు పేరుకొపోయాయని బీరకుప్పం తెలుగుదేశం ప్రసాద్‌రాజు అధికారులను నిలదీశారు. దీనిపై ఎంఆర్ఒ శ్రీనివాసులు స్పందిస్తూ నూతనంగా బాధ్యతలు చేపట్టానని నెల్లోపు భూ సమస్యలన్నింటిని పరిష్కరిస్తాననిహామీ ఇచ్చారు. రాచలకండ్రిగ, ఎస్ఎస్‌పురం గ్రామాలల్లో జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు రాకపోయినా అధికారులు సభను తూతూ మంత్రంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కలీల్‌సాహెబ్, ఎంపిపి కల్పన, జెడ్పిటిసి సుజాత, ప్రత్యేకాధికారి భాస్కర్, ఎంఇఒ బాబయ్యలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో ఉన్న విద్యాజ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గురువారం సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా జరిగింది. ఎంఈవో భువనేశ్వరి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు ప్రయోగాలు, వాటి ఉపయోగాలను తమ విజ్ఞాన మేళవింపుతో ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ ప్రయోగానికి బహుమతులు అందజేశారు. కరెస్పాండెంట్ సంయుక్తారెడ్డి, ప్రిన్సిపల్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వందకోట్లేవి సారథి గారూ..

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి శ్రీకాళహస్తి పట్టణానికి అమృత పథకం కింద వందకోట్లు తెచ్చి పట్టణాన్ని నంబర్ వన్ చేస్తామంటూ మూడేళ్లుగా చెప్తున్నారనీ, మరి ఆ వందకోట్లు ఎక్కడంటూ వైసీపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మిద్దెల హరి జన్మభూమిలో నిలదీశారు. గురువారం నిర్వహించిన జన్మభూమిలో మిద్దెల హరి అమృత పథకం నిధులపై ఇన్‌ఛార్జి చైర్మన్ పార్థసారథితో వాగ్వాదానికి దిగారు. వంద కోట్లు తెస్తామంటూ ప్రజలు మభ్యపెట్టడం కాదనీ, తెచ్చి చూపించాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ 2018-19 బడ్జెట్‌లో అమృతపథకంకు రూ.80 లక్షలే వస్తాయని అంచనా తయారు చేయడం చూస్తే వారి చేతకాని తనానికి అద్దం పడుతోందని విమర్శించారు. దీనిపై బొజ్జల సుధీర్‌రెడ్డి స్పందిస్తూ నిధులన్నీ మంజూరవుతాయనీ, సమస్యలన్నీ పరిష్కారమవుతాయని హామీ ఇచ్చారు.

ముద్రగడను కలిసిన కాపునేతలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి ప్రాంత కాపునేతలు గురువారం కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంను మర్యాదపూర్వకంగా కలిశారు. కాపునేత అంజూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కాపుల రిజర్వేషన్ చట్టబద్ధత కోసం ఈ నెల 27న ముద్రగడ శ్రీకాళహస్తికి వస్తున్న నేపథ్యంలో కాపునేతలు ఆయన్ను ఆహ్వానించారు. గోపి, శేఖర్, జయశ్యామ్, మున్నా, మహిధర్, కల్యాణ్, శ్రీకాంత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-పెద్దపంజాణి: వ్యక్తిగత మరుగుదొడ్లు ను మరియు భహిరంగ మలమూత్ర విసర్జన తదితర అంశాలపై మండలంలోని శ్రీరామపురం ఉన్నతపాఠశాల విద్యార్థులు గ్రామంలో అవగాహనర్యాలీని గురువారం నిర్వహించారు.ఈ ర్యాలీని జెసి-2 చంద్రమౌళి,ఎంఇఓ హేమలత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

జగన్ పాదయాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి జగన్ చిత్తూరు జిల్లా పాదయాత్రను జయప్రదం చేయాలఁ వైసీపీ శ్రీకాళహస్తి ఁయోజకవర్గ అధ్యక్షఁడు బియ్యపు మధుసూదన్‌రెడ్డి కార్యకర్తలకఁ పిలుపుఁచ్చారు. గురువారం స్థాఁక వైసీపీ కార్యాలయంలో ఁయోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. జగన్ సంకల్ప యాత్ర లక్ష్యాలను కార్యకర్తలు, నాయకఁలకఁ మధుసూదన్‌రెడ్డి వివరించారు. పాదయాత్ర జిల్లాకఁ చేరుకఁందనీ, త్వరలో శ్రీకాళహస్తికి రానున్న నేపథ్యంలో పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలఁ కోరారు. అంజూరు శ్రీఁవాసులు, మిద్దెల హరి, గుమ్మడిబాలకృష్ణయ్య, సత్రవాడ ప్రవీణ్, కొట్టెడి మధు, బాలాజీరెడ్డి, వయ్యాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ సామాజిక బాధ్యత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : స్వచ్ఛ భారత్ అందరి సామాజిక బాధ్యతని రాయలసీమ జూనియర్ కాలేజీ కరెస్పాండెంట్ సుబ్బరామిరెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు కళాశాల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్-స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు ప్రధాన వీధుల్లోని ప్రజలకు స్వచ్ఛత లభాలను వివరించారు. స్వచ్ఛ భారత్ లక్ష్యంగా అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపల్ జైభరత్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఫోకస్ 4

రైతుబజారుతో ఒరిగిందేమీ?

- నాసిరకం కూరగాయల అమ్మకం
- ధరల్లో వ్యత్యాసం
- అసంతృప్తితో వినియోగదారులు
- పట్టించుకోని మార్కెటింగ్ శాఖ అధికారులు



ప్రజాశక్తి-తిరుపతి రూరల్: రైతు బజారు అనగా ఆంధ్రప్రదేశ్‌లోని రైతుల బజారు. ఇది చిన్న కమతాలు ఉన్న చిన్న రైతుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 1999లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో మొదటి రైతు బజారు ప్రారంభమైంది. రైతులు పండించిన కూరగాయలను వినియోగదారులకు నేరుగా విక్రయించడానికి ఈ రైతు బజారును ఏర్పాటు చేశారు. ఇందులో రైతులకు, వినియోగదారులకు మధ్య మధ్యవర్తుల జోక్యం ఉండదు.

బయట మార్కెట్‌కు..రైతు బజార్‌కు తేడా లేదు

రైతు బజారులో అమ్ముతున్న కూరగాయల ధరలకు బయట మార్కెట్‌లో ఉన్న ధరలకు పెద్దగా తేడా ఉండటం లేదు. బయట మార్కెట్‌లో ఎంత ధర ఉందో కనుక్కుని అక్కడి కంటే ఇక్కడ ఒకటి లేదా రెండు రూపాయలు మాత్రమే తగ్గించి అమ్ముతున్నారు. దీని వల్ల పెద్దగా వినియోగదారులకు ఒరిగిందేమీ లేదు. అధికారులు బినామీలను దళారులు ఇచ్చే మామూళ్ల మత్తులో ఏం అనలేని పరిస్థితి నెలకొంది. దళారులు, బినామీలు కూడా లేకపోతే ఇక్కడ రైతు బజారుల్లో కూరగాయలు విక్రయించే వారు ఉండరనే భావనతో వ్యవహరిస్తున్నారు.

రైతులు, వినియోగదారులు ఇద్దరూ మధ్యవర్తుల దోపిడీకి గురికాకుండా ఈ పద్ధతి బాగుంటుందని ఒకే అభిప్రాయానికి వచ్చారు. వ్యవసాయ ఉత్పత్తులు తాజాగా నాణ్యతతో కూడిన కూరగాయలు అందుబాటులో వినియోగదారులకు లభిస్తాయి. రైతులు కూరగాయలను తమ పొలంలో స్వయంగా పండించి విక్రయించడం ద్వారా దళారుల ప్రభావం ఉండదు.

ఇతర కూరగాయలు మార్కెట్‌లో కంటే రైతు బజారులోని మార్కెట్‌లో ధరలు తక్కువగా ఉండేందుకు వినియోగదారులకు ఉపయోగపడుతుంది. దళారీ వ్యవస్థ నుంచి రైతులను కాపాడాలనే సదుద్దేశంతో ఏర్పాటు చేసిన రైతుల బజారులో అధికారుల అలసత్వంతో లక్ష్యానికి దూరంగా ఉంటున్నాయి. వ్యవసాయ మార్కెటింగ్ అధికారులు రైతు బజార్‌ను మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు. రైతులు తాము పండించిన పంటకు సరైన ధర లభించకపోవడంతో పాటు వినియోగదారులకు తాజా కూరగాయలు అందించాలన్న వారి సంకల్పం కూడా నెరవేరడం లేదు. రైతు బజారులో చోటుచేసుకున్న అక్రమాలు, ధరలు ఎక్కువగానే ఉన్నా మార్కెటింగ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. వారి వల్ల ఇటు రైతులకు అటు వినియోగదారులకు పెద్దగా ఒరిగిందేమీ లేదని వినియోగదారులు వాపోతున్నారు.

నాసిరకం కూరగాయల అమ్మకం

నగరంలోని రైతు బజారులో నాసిరకం కూరగాయలను విక్రయిస్తున్నారని బహిరంగంగానే వినియోగదారులు చర్చించుకుంటున్నారు. ఫలితంగా నాణ్యమైన కూరగాయలు కొనుక్కునేందుకు రైతు బజారుకు వచ్చిన వినియోగదారులంతా తీవ్ర ఆవేదనతో వెళ్తున్నారు. దీంతో తక్కువ ధరకే నాణ్యమైన కూరగాయలు అందే పరిస్థితులు రైతు బజారులో అంతంత మాత్రంగానే ఉంటున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నాణ్యమైన కూరగాయలను నగరంలోని పెద్ద పెద్ద హోటళ్లకు తరలిస్తుండగా నాసిరకం కూరగాయలను రైతు బజారుకు తరలించి వినియోగదారులకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రైతు బజారులో నాణ్యమైన, తాజా కూరగాయలను అమ్మాలని వినియోగదారులు కోరుతున్నారు. రానున్న కాలంలో రైతు బజారు ఇలానే కొనసాగితే వినియోగదారులంతా సూపర్‌మార్కెట్ల దారి పట్టాల్సి వస్తుందని వినియోగదారులు చర్చించుకుంటున్నారు.

ఆర్ఒ ప్లాంట్ ప్రారంభం



ఆర్ఒ ప్లాంటును ప్రారంభిస్తున్న లోకేష్ దాసాజీ

ప్రజాశక్తి-వరదయ్యపాళెం: మండలంలోని అయ్యవారిపాళెం పంచాయతీలో ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఒన్ హూమ్యానిటీ కేర్, అమ్మా భగవాన్ సేవా ట్రస్టు వారు శుద్ధజలాల ప్లాంట్‌ను ఆ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. అనంతరం ఈ ప్లాంట్‌ను గురువారం నాడు ట్రస్ట్ ప్రతినిధి లోకేష్‌దాసాజీ చేతుల మీదుగా అయ్యవారిపాళెం అంగన్‌వాడీ భవనం ఆవరణలో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం లోకేష్‌దాసాజీ తమ పంచాయతీలో తాగునీటి కోసం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని తమ ప్రాంతంలో ఆర్ఒ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా ఆ ప్రాంతంలో ఈ ప్లాంటు ఏర్పాటు చేసినందుకు అమ్మా భగవాన్ వారికి, లోకేష్‌దాసాజీకి సర్పంచ్ మునిక్రిష్ణయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎంపిపి జీవమ్మ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేపడుతున్న అమ్మా భగవాన్ సంస్థను అభినందించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సుబ్రమణ్యం, ఎంఇఒ సరస్వతి, పిఆర్ఒ ఖాదర్‌బాషా, భువనేశ్వర్‌లు పాల్గొన్నారు.







ఆదరణేదీ.. ఆదరించేవారేరీ..?

- శ్రమకు తగిన ఆదాయం లేక తయారీదారుల విలవిల
- మారుతున్న నాగరికతతో తగ్గిన కుండల వాడకం
- చేతివృత్తిని నమ్ముకున్న వారికి పనిలేక పస్తులు
- ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపులు





ప్రజాశక్తి-వాల్మీకిపురం:

పుడమి తల్లిని నమ్ముకుని జీవనోపాధి సాగిస్తున్న బడుగు జీవులకు భృతి కరువయ్యింది. అనాదిగా మట్టి కుండలు తయారు చేస్తూ జీవనోపాధి పొందుతున్న కుటుంబాలకు నేడు పూట గడవని పరిస్థితి ఏర్పడింది. కాలం మారుతోంది.. సాంకేతిక పరిజ్ఞానం కొత్తపుంతలు తొక్కుతోంది.. వివిధ దేశాల వస్తువులు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. ఆధునిక వస్తువుల ప్రవేశంతో కులవృత్తులను నమ్ముకున్న వారికి కష్టకాలం మొదలైంది. వృత్తులు కోల్పోయే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ ఆదుకుంటే తప్ప జీవనం సాగించే పరిస్థితి కనిపించడంలేదు.

ఒకప్పుడు వారు లేనిదే జీవనం లేదు. మట్టిని అపురూప వస్తువులుగా మలిచి, సామాజిక పురోగతికి బాటలు వేశారు. ప్రతి వృత్తి వారికీ వీరి అవసరం తప్పనిసరిగా ఉండేది. వారే కుమ్మర్లు. వారు చేసిన కుండలు, బానలు, అరివేణి కుండలు, దీపపుప్రమిదలు లేకుండా జీవనం సాగేది కాదు. కాలక్రమంలో వారి జీవనానికి ఆధునికత శాపమైంది. ఆధునిక పరికరాల తాకిడితో సంప్రదాయ వృత్తిని నమ్ముకున్న కుమ్మర్లు కుదేలయ్యారు. నైపుణ్యానికి నిలువుటద్దంగా నిలిచిన కుమ్మర్ల వృత్తికి ప్రభుత్వ ప్రోత్సాహం కరువై, సమాజంలో కుండలు కొనేవారే లేకుండా పోయారు. పూర్వం ఏ ఇంటిలో చూసినా మట్టి కుండలు దర్శనమిచ్చేవి. పేదవాడి ఫ్రిజ్‌గా పేరు పొందిన మట్టి కుండలో నీరు నిజంగా మంచినీరే.. కానీ మారుతున్న సమాజంలో మట్టికుండలకు స్థానం లేకుండా పోయింది. వాటి స్థానాన్ని ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్, సిమెంటు వస్తువులు ఆక్రమించేశాయి. దీంతో మట్టికుండల తయారీ కనుమరుగవుతోంది. మట్టిని తెచ్చి మెత్తగా చేసి, తమ చేతులలో అందమైన కుండలుగా తయారు చేసే కుమ్మర్లు నేడు దయనీయ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. పాలకులు, ప్రభుత్వాధికారులు తమ మొర వినడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు.

ఎన్నో వస్తువులు.. మరెన్నో ఆకృతులు

మట్టితో కుండలనే కాకుండా ఆకర్షణీయమైన ఎన్నో రకాల వస్తువులను తయారు చేసేవారు. వంటలు చేసుకునేందుకు, మంచి నీళ్లు తాగేందుకు కుండలు, ముంతలు, దీపాలు వెలిగించుకునేందుకు ప్రమిదలు, పలు రకాల వస్తువులను భద్రపరుచుకునేందుకు బానలు, జాడీలు, మొక్కలు పెంచుకునేందుకు కుండీలు, నీళ్లు పోసుకునే కడవలు, చిన్నారులకు డిబ్బీలు తయారు చేసేవారు.

తగ్గిన మట్టి పాత్రల వాడకం

స్టీల్, రాగి, కంచు, సీవండి, ప్లాస్టిక్ వివిధ మోడళ్లలో వస్తువులు అందుబాటులోకి రావడంతో మట్టి పాత్రల వినియోగం తగ్గి, ఉపాధి కోల్పోయామని పలువురు కుమ్మర్లు వాపోతున్నారు.

కష్టపడితే తిండికి సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోజంతా కష్టపడినా దక్కని కూలి

రేయింబవళ్లు కుటుంబం మొత్తం కష్టపడినా రోజు కూలి గిట్టుబాటు కావడంలేదని కుమ్మర్లు చెబుతున్నారు. ప్రస్తుతం కుండల తయారీకి మట్టిని కొనుగోలు చేయాల్సివస్తోందని, మట్టికూడా దొరకడంలేదని వాపోతున్నారు.

కుల వృత్తిని వదులుకోలేక...

చల్లని మంచినీరు అందించే మట్టి కుండలకు మార్కెట్‌లో గిరాకీ లేక తయారీదారులు నష్టాల బారిన పడుతున్నారు. అయితే తరతరాల నుంచి కులవృత్తిగా వస్తున్న కుండల తయారీని వదులుకోలేకపోతున్నామని, అరకొరగా వచ్చిన ఆదాయంతోనే కుటుంబ పోషణ సాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గతంలో ప్రతి గ్రామంలోనూ ఉన్న కుమ్మరులు గ్రామస్తుల అవసరాలకు తగ్గ మట్టి పాత్రలు, మూతలు తదితర వస్తువులు తయారు చేసి ఇచ్చేవారు. నేటి ఆధునిక యుగంలో లోహపు పాత్రల వాడుక పెరగటంతో అవి కొనేవారే కరువయ్యారని ఆవేదన చెందుతున్నారు.


మట్టి వస్తువుల తయారీకి ఉపయోగించే ముడిసరుకులైన మట్టి, ఊక, పుల్లలు, తదితర వస్తువుల ధరలు బాగా పెరిగాయని, కుటుంబ సభ్యులందరూ



ప్రభుత్వం ఆదుకోవాలి..

చిన్నతనం నుంచి కుండల తయారీ చేస్తున్నాను. ఈ వృత్తిని వదులుకోలేక దీనితోనే జీవనం కొనసాగిస్తున్నాము. కుండలు అమ్ముడుపోక పూట గడవడం కూడా కష్టంగా ఉంది. మార్కెట్‌లోకి రోజురోజుకూ అధునాతన వంట సామాన్లు వస్తున్నాయి. వాటితో పోటీ పడలేని పరిస్థితి నెలకొంది. ప్రత్యామ్నాయంగా బొమ్మలు చేసుకుని జీవనం సాగించునేందుకు పెట్టుబడి లక్షల్లో కావాల్సి ఉంది. కుమ్మర్లకు ప్రభుత్వం షెడ్లను నిర్మించి ఇవ్వాలి. ప్రభుత్వ రాయితీ రుణాలు మంజూరు చేస్తే పని నిలుపుదల లేకుండా చేసుకోగలగుతాం. తద్వారా మాతోపాటు మరికొందరికి భృతి కల్పించేందుకు వీలుంటుంది.

జనార్ధన, చింతపర్తి, వాల్మీకిపురం.



వారసత్వకులవృత్తిని వదులుకోలేం

తాతలకాలం నుంచి వారసత్వంగా వస్తున్న కులవృత్తిని వదులుకోలేకపోతున్నాను. ఒక కుండ తయారు చేసి అమ్మకానికి బయటకు రావాలంటే కనీసం 12రోజులు పడుతుంది. కుటుంబం అంతా పని చేసినా 10 నుంచి 15 కుండలు మాత్రమే తయారు చేయగలం. నెలలో 15 రోజులు పని చేస్తే వాటిని అమ్ముకోవడాని నెలలతరబడి వేచిచూడాల్సి వస్తోంది. కుటుంబ సభ్యులంతా కలసి కష్టపడుతున్నా ఆదాయం జీవనానికి సరిపోతుంది. మట్టి, ఇసుక, కట్టెలు విపరీతంగా ధరలు పెరిగిపోయాయి. మట్టిపాత్రలలో వంటలు వండుకోవడం, మట్టికుండల్లో నీరు తాగడం ఆరోగ్యానికి మంచిది. కుమ్మరులకు ప్రభుత్వం చేయూతనివ్వాలి.

కొకింటి. చంద్ర, సిటియం, మదనపల్లె.





కళ్లుండి అంధులను ఆదుకోకపోవడం

దుర్మార్గం

ఘనంగా ప్రపంచ అంధుల దినోత్సవం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుగుణమ్మ

ప్రజాశక్తి-తిరుపతి సిటి

కళ్లు లేని వారు అంధులు కారని, కళ్లుండి అంధుల గురించి పట్టించుకోకపోవడం అన్యాయమని వక్తలు అన్నారు. లూయిస్ బ్రెయిలీ 209వ జయంతి సందర్భంగా ప్రపంచ అంధుల దినోత్సవాన్ని తిరుపతి ప్రభుత్వ అంధుల శరణాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కపిలతీర్థం వద్దనున్న ఆ హాస్టల్ వద్ద జరిగిన కార్యక్రమానికి తుడా ఛైర్మన్ నరసింహయాదవ్, తిరుపతి అర్బన్ ఏఎస్‌పి ఎంవిఎస్.స్వామి, ఎంఎల్‌ఏ సుగుణమ్మ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిఅర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంధుల కోసం బ్రెయిలీ ప్రత్యేకలిపిని రూపొందించి వారు విద్యావంతులు అయ్యేందుకు ఎంతో కృషి చేశారన్నారు. అయన రూపొందించిన లిపి ఎంతో మంది అంధులు జీవితాలను బాగుచేసిందని కొనియాడారు. చూపు కనబడకపోయిన ఎంతో మంది అంధులు విద్యారంగంలో బాగా రాణిస్తున్నారని, ఈసందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళీ మాట్లాడుతూ కళ్లులేని వారు అంధులు కారని, కళ్లు ఉండి కూడా వీరిని అదుకోలేని ప్రభుత్వనికి నిజమైన అంధత్వమన్నారు. అర్ధగంట సభలో పాల్గొని వేదికపై ఉన్న నాయకులు, అధికారులే ఇక్కడ దోమలకు తట్టుకోలేకపోతున్నారని, అలాంటిది అంధులు పగులు, రాత్రి సమయాల్లో నిరంతరంగా దోమలతో అవస్థలు పడుతుండడం శోచనీయమన్నారు. తుడా ఛైర్మన్ స్పందించి దోమల నివారణకు కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు. టిటిడి తలుచుకుంటే 70 మందికి కాదు, 700మంది అంధులకు ఉపాధి కల్పించొచ్చు, కానీ అక్కడున్న అధికారులు, నాయకులు స్పందించకపోవడం వల్లే అంధులు ఉపాధి లేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. దళిత గోవింద చేస్తున్న టిటిడి దివ్యాంగుల గోవింద పేరుతో అంధులు అనాధశరణాలయంలోకి దేవున్ని తీసుకుని వస్తే బాగుంటుందని పేర్కొన్నారు. అంధులు సమస్యలపై పోరాడేందుకు సిఐటియు, అనుబంధ సంఘాలు ఎపుడూ అండగా ఉంటాయన్నారు. అనంతరం ఆదర్శమహిళాగా ఎంపికైన విజయలక్ష్మీతో పాటు చంద్రశేఖర్, నాగపద్మజలను వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు వై.ప్రవీణ్, వార్డున్ ఆక్బర్ ఆలీ, శ్రీధర్, చిట్టిబాబురెడ్డి, బాలాజీ, వెంకటరమణ, హరికృష్ణ, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పిఎఫ్‌చే సైకిల్ యాత్ర

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఎస్‌పిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైకిల్ యాత్ర గురువారం మధాహ్నం రేణిగుంటకు చేరుకుంది. ఈ సందర్భంగా టిటిడి సివిఎస్‌వో ఆకె రవికృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై సైకిల్ యాత్ర చేస్తున్న వారికి స్వాగతం పలికారు. ఎస్‌పిఎఫ్ కమాండో బివి.రామిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ నాయుడు పేట నుంచి రేణిగుంట మీదుగా రైల్వే కోడూరు వరకు 100 కిలోమీటర్ల మేర 54 మంది ఎస్‌పిఎఫ్ సిబ్బంది సైకిల్ యాత్ర నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. అనంతరం ఈ సైకిల్ యాత్ర కరకంబాడి మీదుగా రైల్వేకోడూరుకు బయలుదేరింది. ఈ కార్యక్రమంలో ఎస్‌పిఎఫ్ తిరుపతి డిఎస్‌పి శంకరరావు, తిరుమల డిఎస్‌పి మనోహర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం అంటూ గురువారం నగర పాలక సంస్థ పాఠశాల విద్యార్థులు స్థానిక గాంధీ విగ్రహం ఎదుట స్వచ్ఛతే సేవా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం, మరుగుదొడ్లు నిర్మించుకుందాం అంటూ నినాదాలు చేశారు. పారిశుధ్య మెరుగుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉపాధ్యాయులు సూచించారు.

నేడు దండు మారెమ్మకు మండల పూజ

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు

మండల పరిధిలోని పెద్దకాల్వ పంచాయతీ చెర్లోపల్లిలో ఉన్న దండుమారెమ్మ ఆలయంలో మండల పూజలను శుక్రవారం నిర్వహిస్తున్నట్లు గురువారం ఒక ప్రకటలో నిర్వాహకులు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కార్యదర్శి, విఆర్‌ఒలపై గ్రామస్తుల ఆగ్రహం

ప్రజాశక్తి-రామచంద్రాపురం

పంచాయతీ కార్యదర్శి బాలాజీ, విఆర్ఒ కుమార్‌లపై 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో గణేశ్వరపురం పంచాయతీ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని గణేశ్వరపురం, నెన్నూరు, నడవలూరు పంచాయతీలలో 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గణేశ్వరపురం పంచాయతీ ప్రజలు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి, విఆర్ఒ కుమార్‌లు విధులను సక్రమంగా నిర్వహించలేదన్నారు. తాము నిర్మించుకున్న మరుగుదొడ్లకు, గృహనిర్మాణాలకు బిల్లులు ఇంత వరకూ చెల్లించలేదన్నారు. పంచాయతీ కార్యదర్శి పింఛన్ల మంజూరులో జాప్యం చేస్తున్నారన్నారు. అనంతరం ఎంపిపి బింధుమాదవి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలోనే రైతులకు సబ్సిడీ యంత్రాలు, ఎరువులు దొరుకుతున్నాయన్నారు. రూ.200 ఇచ్చే పింఛన్‌ను రూ.1000 నుంచి రూ.1500 వరకూ చేసిన ఘనత సిఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు లీలామోహన్ నాయుడు, మాజీ ఎంపిపి కేశవుల నాయుడు, మాజీ జడ్‌పిటిసి దేవానంద నాయుడు, వైస్ఎంపిపి మధుసూదన్‌రెడ్డి, ఎంపిడిఒ వెంకటేష్, ఎపిఒ కవిత, ఎపిఎం లావణ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు రిటైర్డు ఉద్యోగుల భవన ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన భవనాన్ని తిరుపతిలో ఈ నెల 5న ప్రారంభిస్తున్నట్లు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి గురురాజారావు తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ తిరుపతిలో మొట్టమొదటిసారిగా పెన్షనర్లుందరూ విరాళాలు సేకరించి నరసింహతీర్థం రోడ్డులోని అమీత్‌నగర్‌లో నూతన భవనాన్ని నిర్మించామన్నారు. ఉదయం 8 గంటలకు జరిగే ప్రారంభోత్సవానికి మంత్రి అమరనాథ్‌రెడ్డి, ఎంపిలు వరప్రసాదరావు, శివప్రసాద్, ఎంఎల్‌సి యండపల్లి శ్రీనివాసులరెడ్డి, ఎంఎల్ఏ సుగుణమ, తుడా చైర్మన్ నరసింహయాదవ్, జిల్లా కలెక్టరు ప్రద్యుమ్న, కార్పొరేషన్ కమిషనర్ హరికిరణ్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిద్దయ్య, బాలాజీ, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఐఎపి కార్యక్రమం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

పుత్తూరులోని సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల ఇండస్ట్రీ అకడమియా పార్టనర్‌షిప్ ప్రోగ్రామ్‌ను ఈ నెల 5న ప్రారంభిస్తున్నట్లు ఆ కళాశాల అధినేత అశోక్‌రాజు తెలిపారు. స్థానిక రిడ్జ్ హోటల్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రోగ్రామ్ ద్వారా కళాశాలలోని విద్యార్థులను, అధ్యాపకులను పరిశ్రమల నిపుణులతో అనుసంధానం చేసి, ప్రస్తుతం పరిశ్రమలు ఎదురు చేస్తున్న ఇంజనీర్లు, మేనేజర్లును అందించడమే లక్ష్యంగా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ టెక్నో కమర్షియల్ విద్యా వ్యవస్థను తమ విద్యా సంస్థలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం ప్రఖ్యాతిగాంచిన 30 పరిశ్రమలను భాగస్వాములుగా చేసుకుని ఇండస్ట్రీ అకడమియా పార్టనర్‌షిప్ (ఐఎపి) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పికె.ఘోష్, ప్రిన్సిపాళ్లు డాక్టరు కె.చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

అసౌకర్యాల నడుమ పాకాల ఆర్‌టిసి బస్టాండు


దుకాణాలతో కుంచించుకుపోతున్న వైనం
అపరిశుభ్రంగా ఆవరణ
పట్టించుకోని అధికారులు



బస్టాండు ఆవరణలో విచ్చలవిడిగా వెలసిన దుకాణాలు

ప్రజాశక్తి-పాకాల

సమస్యల నడుమ సౌకర్యాల లేమితో పాకాల ఆర్‌టిసి బస్టాండు దర్శనమిస్తోంది. పట్టించుకునే నాథుడే లేక బస్టాండు ఆవరణలో చిన్న చిన్న దుకాణాలు వెలసి బస్టాండు కుచించుకుపోతోంది. దీర్ఘకాలంగా ఆర్‌టిసి బస్టాండులో సరైన వసతులు కల్పించాలని ప్రజలు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. వర్షాకాలంలో బస్టాండు ఆవరణ బురదమయంగా మారి చెరువును తలపిస్తుంటుంది. తిరుపతి, చిత్తూరు, ఐరాల, పులిచెర్ల, పెనుమూరు మండలానికి చెందిన ప్రయాణికులు పాకాల బస్టాండు నుంచే ప్రయాణాలు సాగిస్తుంటారు. పాకాల రైల్వే జంక్షన్ కావడం వల్ల ఇతర జిల్లాలు, రాష్ట్రాల ప్రజలు, ఐరాల మండలంలో ఉన్న కాణిపాకం వరకు వరసిద్ధి వినాయకస్వామిని దర్శించుకోవడానికి వస్తుంటారు. ఇలాంటి ప్రదేశంలో ఉన్న ఆర్‌టిసి బస్టాండులో సరైన వసతులు లేక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



నిరుపయోగంగా టీవీ

తాగు నీటి వసతి లేకపోవడం, బస్టాండులో వెలగని విద్యుత్ దీపాలు, ప్రయాణికులు కూర్చోవడానికి కుర్చీలు లేక సమస్యలకు కేరాఫ్‌గా మారింది. వినోదం కోసం ఏర్పాటు చేసి టీవీ పనిచేయడం లేదు. ఇక మరుగుదొడ్డికి వెళ్లాలంటే రూ.10 వరకు వసూళ్లు చేస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి కళాశాలకు వచ్చే విద్యార్థులు బస్టాండులో నిలబడే స్థలం కూడా ఉండడంలేదు. ఆర్‌టిసి బస్టాండు ఆవరణలో 13 దుకాణాలు నిర్మించి బాడుగలకు ఇచ్చారు. ఈ దుకాణాల ద్వారా నెలకు రూ.30 వేల వరకు ఆదాయం ఆర్‌టిసికి వస్తుంది. అయినా ఇక్కడి ప్రయాణికులకు మాత్రం సరైన వసతులు కల్పించడంలో అధికారులు నిరక్ష్యం వహిస్తున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

చూసీచూడనట్లు అధికారులు

రాజకీయ పార్టీలు ఏ కార్యక్రమం చేపట్టినా బస్టాండ్ ముందు ఉన్న రోడ్డుపైనే నిర్వహిస్తారు. ఆ సమయంలో అధికారులందరరూ హాజరవుతారు. ముందు ఉన్న బస్టాండ్ ఆవరణను చూసీ చూడనట్లుగా వెళ్లిపోతారు. ఈ విధంగా ఉండటం వల్ల పాకాల ఆర్‌టిసి బస్టాండు సమస్యల పుట్టగా మారింది. అడిగేవారు లేక అధ్వానంగా తయారైంది. బస్టాండు పక్కనే వారపు సంత ప్రతి సోమవారం జరుగుతుంది. ఆ రోజు ఆర్‌టిసి బస్టాండు మొత్తం ద్విచక్ర వాహనాలతో నిండిపోతుంది. బస్సులు బస్టాండు ఆవరణలోకి రావడానికి కూడా ఇబ్బందికరంగా ఉంటుంది. అటువంటి సమయాల్లో బస్సు ఎక్కడానికి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా కొన్ని సందర్భాల్లో ప్రయాణికులకు గాయాలైన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇలాంటి వాటిపై అధికారులు దృష్టి సారించి ఆర్‌టిసి బస్టాండులో వసతుల ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే బస్టాండు ఆవరణలో సిసి రోడ్లు వేసి దుమ్ము, బురద లేకుండా ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు. తాగునీటి వసతి కల్పించాలని విద్యార్థులు, స్థానికులు కోరుతున్నారు..



తాగునీటి కులాయి లేని దుస్థితిలో..



ఇరుకుగా ఉన్న పాకాల ఆర్‌టిసి బస్టాండ్

నిలదీతల మధ్య జన్మభూమి, మా ఊరు



తుడా చైర్మన్‌ను వినతి చేస్తున్న ఎంపిటిసి సుమన్, సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-తిరుపతి రూరల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి సభలు రసాభాసగా సాగుతున్నాయి. గురువారం తిరుచానూరు, తనపల్లి, కుంట్రపాకం గ్రామాలలో జన్మభూమి సభలు ఎంపిడిఒ అధ్యక్షతన నిర్వహించారు. తనపల్లిలో సర్పంచ్, ఎంపిటిసిలు జన్మభూమిని బహిష్కరించారు. తిరుచానూరులో జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎంపిడిఒ, తహశీల్దార్ లేని సభ ఎందుకని ఎంపిటిసి సుమన్ ప్రశ్నించడంతో టెలీ కాన్ఫెరెన్స్‌లో ఉన్న ఎంపిడిఒ రవికుమార్ నాయుడు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిటిసి సుమన్, సిపిఎం నాయకులు జయచంద్ర, శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించని జన్మభూమి గ్రామ సభలు ఎందుకని అధికారులను, తుడా ఛైర్మన్ నరసింహయాదవ్‌ను నిలదీశారు. నాలుగేళ్లుగా జన్మభూమి నిర్వహిస్తూ అర్జీలు తీసుకుంటున్నారే తప్ప ఏ ఒక్క అర్జీదారునికీ న్యాయం జరగలేదన్నారు. రూరల్‌లో చాలా మంది నిరుపేదలు ఉన్నా పట్టణంలోని వారికి రూరల్ హౌసింగ్ కింద ఎన్‌టిఆర్ గృహాలు మంజూరు చేస్తున్నారన్నారు. దీని వల్ల రూరల్‌లోని నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందడం లేదన్నారు. తుడా ఛైర్మన్ నరసింహయాదవ్ కల్పించుకుని రాత పూర్వకంగా సమస్యలను పరిష్కరిస్తానని ఎంపిటిసి సుమన్‌కు హామీ ఇచ్చారు. టిడిపి కార్యకర్తల వీరవిహారంతో తిరుచానూరు జన్మభూమి సభను రసాభాసగానే ముగించారు. కుంట్రపాకంలో జరిగిన సభలో ఎంపిడిఒ రవికుమార్ నాయుడు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి, మా ఊరును నిర్వహిస్తోందన్నారు. ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకోవాలే తప్ప బహిష్కరించడం బావ్యం కాదని ఆవేదన వ్యక్తం చేశారు.

తవణంపల్లి: ఆరోగ్యవంతమైన సమాజమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్‌సి పోతుల సుజాత పేర్కొన్నారు. గురువారం ఎంపిపి సరళకుమారి ఆధ్వర్యంలో తొడతర, చెర్లోపల్లి, జి.గొల్లపల్లి, సరకల్లు తదితర పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. గురుకులువారిపల్లి గ్రామ సభలో ఎంఎల్‌సి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యవంతమైన జీవితం గడపాలన్నారు. మాతా, శిశుమరణాలు తగ్గించడానికి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. అనంతరం మండలంలోని 16 మంది గర్భిణులకు సీమంతాలు చేసి పసుపు, కుంకుమ, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వెంకటేశ్వరచౌదరి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ సప్తగిరి ప్రసాద్, వైస్ఎంపిపి భాస్కర్‌నాయుడు, అర్ధగిరి ఆలయ చైర్మన్‌జెట్టిపల్లి శ్రీనివాసులు, మండల టిడిపి అధ్యక్షుడు వేణుగోపాల్‌నాయుడు, ఎపీడీ అరుణాదేవి, హౌసింగ్ డిఇ రామస్వామిరెడ్డి, తహశీల్దార్ వరలక్ష్మీ, ఎంపిడిఒ రవికుమార్, సిడిపిఒ నిర్మల తదితరులు పాల్గొన్నారు.



తవణంపల్లిలో.. గర్భిణులతో ఎంఎల్‌సి పోతుల సునీత

మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-బంగారుపాళ్యం

జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాల విద్యార్థులు మండలంలోని గ్రామాల్లో మరుగుదొడ్ల అవశ్యకతపై ర్యాలీ చేశారు. పాఠశాల విద్యార్థులు ప్రతి ఇంటికీ వెళ్లి మరుగుదొడ్డిని నిర్మించుకునేలా తల్లిదండ్రులకు తెలపాలని సూచించారు.

అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-పాకాల

గానుగపెంట పంచాయతీ ధనుంజయవారిపల్లెలో నిప్పు అంటుకున్న మూడు ఇళ్లు దగ్ధమైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఈ అగ్నిప్రమాదంలో దాదాపు రూ.3 లక్షల ఆస్తి నష్టం జరిగింది. పాకాల పోలీసుల, రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితులు జయమ్మ, ఇంద్రాని, ప్రభాకర్‌లు తమకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని కోరారు.

టిడిపిలోనే రాజేష్

ప్రజాశక్తి-రామచంద్రాపురం

ఎన్ఆర్.కమ్మపల్లి పంచాయతీకి చెందిన నాందెండ్ల రాజేష్ టిడిపిలోనే ఉన్నారని టిడిపి మండలాధ్యక్షుడు లీలామోహన్‌నాయుడు తెలిపారు. టిడిపి నుంచి వైసిపిలోకి చేరాడు అనడం సమంజసం కాదన్నారు. తిరుపతికి వెళ్తున్న రాజేష్‌ను వైసిపికి చెందిన నాయకులు పిలిచి బలవంతంగా కండువా వేశారన్నారు. అయితే తాను టిడిపిలోనే కొనసాగుతున్నాడని రాజేష్ పేర్కొన్నాడు. బలవంతపు ధోరణులు మానుకోవాలని టిడిపి నాయకులు తెలిపారు. కార్యక్రమంలో వైస్ఎంపిపి మదుసూదన్‌రెడ్డి, బాబుయాదవ్, చిట్టి, మండల అధికార పార్టీ అధ్యక్షులు కందుల ప్రసాద నాయుడు, యువత కార్యదర్శి గోపీచంద్, యువత అధ్యక్షులు డిల్లీ రెడ్డి, బాలాజీ నాయుడు, శేఖర్, ప్రసాద్ పాల్గొన్నారు.



టిడిపి కార్యకర్తలతో రాజేష్

మూడో రోజుకు చేరిన జన్మభూమి

ప్రజాశక్తి-కెవిబిపురం మండలంలోని రాయపేడు పంచాయతీలో గురువారం ఘనంగా జన్మభూమి కార్యక్రమం నిర్వహించినట్లు మండలాధ్యక్షుడు మునస్వామి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తలారి ఆదిత్య విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ప్రజలకు ఎన్నో పథకాలను అందజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మార్కెట్ ఛైర్మన్ రామాంజులు నాయుడు, సర్పంచ్ సురేష్, బాలనాయుడు, వైస్ ఎంపిపి కిరణ్‌యాదవ్, జెడ్పిటిసి వాణి, సర్పంచ్ అధ్యక్షురాలు భారతి చెంగారెడ్డి, ,సాంకేతిక విభాగ అధ్యక్షుడు సురేష్‌చౌదరిలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని పుల్లారెడ్డి కండ్రిగ, అమ్మపాళెం గ్రామాలల్లో మూడు రోజు జన్మభూమి కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఎంపిడి మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు చేరడానికి జన్మభూమి కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రజల సమస్యలను అధికారులకు అర్జీల రూపంలో అందించాలని కోరారు.



మాట్లాడుతున్న కలెక్టర్

పుల్లారెడ్డి కండ్రిగ గ్రామంలో ఒకరికి రేషన్‌కార్డు అందజేశారు. చంద్రన్న కానుకలు, చంద్రన్న బీమా, పిల్లలకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి విజయలక్ష్మి, ఎపిఎం పరుశురాం రెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మండలంలోని చుక్కలనిడిగల్లు గ్రామంలో గురువారం జన్మభూమి కార్యక్రమం మూడవ రోజు ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఆర్‌ఒ సుబ్రమణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి ముఖ్య ఉద్దేశ్యం ప్రజల వద్దకే పాలన వచ్చినట్లుగా తెలిపారు. గ్రామాలల్లోని ప్రజలు తమకు ఎటువంటి సమస్యలు ఉన్నా అర్జీల ద్వారా తదితర అధికారులకు అందించి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. అనంతరం చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు.

రేణిగుంటః మండలంలోని గురువరాజపల్లి, వెదర్లచెరువు గ్రామాలల్లో ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న, సబ్ కలెక్టర్ నిషాంత్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే మరుగుదొడ్ల ప్రతి ఒక్క ఇంట్లో ప్రతి ఒక్కరూ ఏర్పాటు చేసుకోవాలని దీనికి రాష్ట్ర ప్రభుత్వం రూ.15వేలు ఇస్తుందని తెలిపారు. ఎంపిడిఒ సుధాకర్, తహశీల్దార్ నరిసింహులు నాయుడు, మండలాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎంపిపి స్వాతి, జెడ్పిటిసి చెర్లోపల్లి లీలావతి, సర్పంచ్ మంజుల, వైస్ ఎంపిపి సుజాత పాల్గొన్నారు. గుత్తివారిపల్లి ఆరుంధతి హరిజనవాడలోని శిథిలావస్థలో ఉన్న కాలనీ ఇళ్లను వెంటనే ప్రభుత్వం ఎన్‌టిఆర్ గృహల ద్వారా ఏర్పాటు చేయాలని మహిళలు వినతిపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉదయ్‌కుమార్ రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు. అనంతరం చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో నియోజక వర్గం



నిలదీస్తున్న శేషాద్రి

ప్రజాశక్తి-నాగలాపురం తెలుగుదేశ ప్రభుత్వం ఇన్ని సంవత్సరాలు అధికారంలో ఉన్నా సత్యవేడు నియోజకవర్గం అభివృద్ధి శూణ్యమని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ డాక్టర్ ఎడి శేషాద్రి ఎద్దేవా చేశారు. పుత్తూరు నుంచి తమిళనాడు ప్రాంతం ఊతకోట వరకు రోడ్డు మరమ్మతుకు గుర్తైనా రోడ్డు, భవనశాఖాధికారులు నిద్రావస్థలో ఉన్నారని విమర్శించారు. ఈ మార్గంలో నిత్యం తిరుమల నుంచి చెన్నయ్‌కు బస్సులు, లారీలు తిరుగుతున్నాయని, తిరుమలకు భక్తులు కాలినడకన వెళ్తుంటారని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడని జన్మభూమి కోసం కొన్ని వేల కోట్లు రూపాయిలు ఖర్చు చేస్తున్నారేతప్ప రోడ్డు మరమ్మతు పనులు చేయాలని ఉద్దేశం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రవినాయుడు, మనినాయుడు, జ్ఞానకన్ను. జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ శ్యామ్యుల్ కుమార్ పాల్గొన్నారు.

ముగింపు సభ

ప్రజాశక్తి-రేణిగుంట మండలంలోని కరకంబాడి పంచాయతీ తారకరామ నగర్‌లో రెండు రోజులగా జరుగుతున్న పాదయాత్ర ముగింపు సభ సందర్భంగా జనరల్ బాడి మీటింగ్ నిర్వహించారు. శుక్రవారం జరిగే జన్మభూమి కార్యక్రమంలో తారకరామనగర్‌లో ఉన్న సమస్యలపై అధికారులతో మాట్లాడాలని, ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజా సమస్యలను వినాలని కోరుతూ గురువారం స్థానిక పాఠశాల వద్ద ప్రజలందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకుడు శివానందం మాట్లాడుతూ గత జన్మభూమి కార్యక్రమంలో ప్రజా సమస్యలను పరిష్కారించాలని కోరిన నాయకుల పై తప్పుడు కేసులు బనాయించరని ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాజశేఖర్, వార్డు మెంబర్ సత్యశ్రీ, ఈశ్వరి, సిపిఎం మండల కార్యదర్శి హరినాథ్‌లు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజలు

గత జన్మభూమి సమస్యలకు పరిష్కారమేదీ!



అర్జీ ఇస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి గత జన్మభూమి సమస్యలకే ఇప్పటి వరకు పరిష్కారం లేదనీ, మలి విడత జన్మభూమి ఎందుకని సీపీఎం ప్రశ్నించింది. గురువారం పట్టణంలోని 11వ వార్డు సంతమైదానంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో సీపీఎం నాయకులు సమస్యలపై నిలదీశారు. గత జన్మభూమిలో సంతమైదానంలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలంటూ వినతి ఇచ్చామనీ, ఇప్పటి వరకు అతీగతీ లేదని పట్టణ కార్యదర్శి కుమార్ విమర్శించారు. ఈ జన్మభూమిలోనైనా సమస్యలకు పరిష్కారం చూపాలని ఇన్‌ఛార్జి ఛైర్మన్ ముత్యాల పార్థసారధి, కమిషనర్ రమేష్‌బాబు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కుప్పమ్మ, ఈశ్వరయ్య, మూర్తి, వెంకటేష్, సుమశ్రి, సరస్వతమ్మ, వల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

విలేకరి సుధీర్‌కు
ఆర్థిక సాయం



ఆర్థికసాయం చేస్తున్న టిడిపి నేత అజయ్ ప్రతాప్

తిరుపతి (మంగళం)

గుండె పోటుతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రజాశక్తి విలేకరి సుధీర్‌బాబు తల్లి లక్ష్మికి ఆర్థిక సాయంగా పదివేలు రూపాయలు నగదును టిడిపి నేత అజయ్ ప్రతాప్ అందజేశారు. మంగళం ప్రజాశక్తి విలేకరిగా పనిచేస్తున్న సుధీర్‌బాబు తల్లి లక్ష్మికి బుధవారం రాత్రి గుండెపోటు వచ్చింది. గమనించిన కుటుంబీకులు హుటాహుటిన నగరంలోని ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించిన నేపథ్యంలో మెరుగైన వైద్య చికిత్స అందించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఆర్థిక సాయం అందజేసిన అజయ్ ప్రతాప్‌కు విలేకరి సుధీర్‌బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-వరదయ్యపాళెం

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల తొమ్మిదో తేదీ ఆపోలో టైర్ పరిశ్రమకు శంకుస్థాపనకు రానున్న సందర్భంగా పకడ్బందిగా చేయాలని జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం చిన్నపాండూరు వద్ద ఆపోలో టైర్స్ పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్న ప్రదేశాన్ని, సభ నిర్వహించనున్న ప్రాంతం, హెలిప్యాడ్ ప్రాంతాలను చిత్తూరు ఎస్పీ రాజశేఖర్ బాబు , సబ్ కలెక్టర్ నిషాంత్‌కుమార్‌లతో కలిసి ఏర్పాట్లును పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్ వివరిస్తూ ఆపోలో టైర్స్ తయారి పరిశ్రమ రూ.12వందల కోట్లతో ఏర్పాటు చేసి



పరిశీలిస్తున్న కలెక్టర్

దాదాపు 600మందికి పైగా ప్రత్యక్ష ఉపాధిని కల్పించనున్నారన్నారు. సభ వేదికపై డిజిటల్ బ్యాగ్రౌండ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పాదయాత్ర కరపత్రాలు విడుదల



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-రేణిగుంట ఇళ్లు సాధన పోరాట సంఘం ఆధ్వర్యంలో జనవరి ఐదోవ తేదీ నుండి ఎనిమిదోవ తేదీ వరకు రేణిగుంట పంచాయతీ పరిధిలో ఈ పాదయాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఇళ్లు సాధన పోరాట కమిటీ కన్వీనర్ నరిసింహు రెడ్డి తెలిపారు. ఇళ్లకు అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇంటి కళ సాధించుకోవడమే ఈ పాదయాత్ర లక్ష్యమని అందుకు పేదలను చైతన్యపరచి ఐక్యం చేయడం కోసం ఈ పాదయాత్ర కరపత్రాలను పంచడం జరుగుతుందని తెలిపారు. ఎంపిటీసీ సుజాత, వార్డు మెంబర్ ఈశ్వరి, హరినాథ్, మురళి, నాగరాజులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-కెవిబీపురం

మండలంలోని రాయపేడు పంచాయతీలో గురువారం పశువులకు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు పశు వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీపతి తెలిపారు. ఈ



పశువులకు మందులు పంపిణీ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధికంగా ఈ మాసంలో పశువులకు గాలి అమ్మోరు, మెడవాపు, నోట్లో జోముకారడం, జ్వరం రావడం వంటి జబ్బులు ఎక్కువగా వస్తాయని అందుకు ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేసి మందులు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి-నాగలాపురం

మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం స్థానిక కళాశాల నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ మాట్లాడుతూ అందరూ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఆరోగ్యంగా జీవించాలంటే మన చుట్టూ స్వచ్ఛమైన వాతావరంణం ఉండాలన్నారు. బహిరంగ మూత్ర విసర్జన, మలవిసర్జన చేయడం వల్ల ఎన్నో అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందని ఆయన తెలిపారు. అనంతరం సిఒపిఆర్‌డి లక్ష్మిపతి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు సాంకేతిక విజ్ఞానంపై అవగహన పెంచుకొని విద్యార్థుల అభ్యున్నతి సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ బాబయ్య, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు విజయ, అధ్యాపకులు రాజేష్, దేవేంద్ర, జాకీర్, మురళి, హిమబిందు, రెడ్డెప్ప, కుమార్, పద్మా, రామకృష్ణలు పాల్గొన్నారు.

నీటి కొరతతో విద్యార్థులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఒక్కటి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తాగడానికి శుద్ధమైన నీరు లేక నానావస్థలు పడుతున్నారు. మధ్యాహ్న భోజన సయమంలో అన్నం తిన్న వెంటనే నీరు కోసం పంపుదగ్గరుకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. అలాగే కాలకృత్యాలకు కూడా నీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్ల నిర్మించాలని, అటు పిల్లలు తల్లిదండ్రులు , ఇటు గ్రామస్థులు కోరుతున్నారు.



నాసిరకంగా తాగునీటి కొళ్లాయిలు

టిటిడి ఉద్యోగాలు స్థానికులకు కేటాయించాలి

ప్రజాశక్తి-తిరుపతి సిటి

టిటిడిలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల్లో స్థానికులకు 25 శాతం కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామానాయుడు డిమాండు చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో మతోన్మాదుల ఆగడాలకు అంతులేకుండా పోతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక నిర్ణయాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాధాకృష్ణ, రామచంద్రయ్య, చిన్నం పెంచులయ్య, ఎన్‌డి.రవి తదితరులు పాల్గొన్నారు.

రెడ్డినాడు క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మదనపల్లెఅర్బన్


రెడ్డినాడు క్యాలండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

స్థానిక బెంగళూరు రోడ్డులోని రెడ్డి సంక్షేమ సంఘం ఆవరణంలో అఖిల భారత రెడ్డి సంఘాల సమాఖ్య ఉపాధ్యాక్షుడు కనుగొండ మద్దిరెడ్డి, మదనపల్లె రెడ్డి సంక్షేమ సంఘం కార్యదర్శి కంభం నాగభూషణంరెడ్డిల చేతులమీదుగా రెడ్డినాడు క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మద్దిరెడ్డి మాట్లాడుతూ అందరికీ నూతన సంవత్సవర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి సంవత్సరం రెడ్డినాడు క్యాలెండర్ ప్రచురిస్తున్నామని తెలిపారు. కంభం నాగభూషణరెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుపోవడానికే రెడ్డినాడు మాసపత్రిక వెన్నుదన్నులా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవసలహాదారులు సి.తిమ్మారెడ్డి, ఉపాధ్యాక్షులు సి.వేమనారాయణరెడ్డి, సాంబశివారెడ్డి, ఎ.సిద్దారెడ్డి, కె.సుధాకరరెడ్డి, ఎ.అంకిరెడ్డి, శివరామిరెడ్డి, రాంమోహన్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, దామోదర్‌రెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ

జనవరి నాల్గోవ తేదీన మండలం కేంద్రంలో వికాస్ జూనియర్ కాలేజీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పరిశుభ్రత, మరుగుదొడ్ల వినియోగం పై గురువారం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వికాస్ విద్యా సంస్థల ఛైర్మన్ పల్లమాల సుధాకర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలతో పరిశుభ్రత, మరుగుదొడ్ల వినియోగం పై ప్రజలకు అవగహన కల్పిస్తున్నట్లు తెలిపారు. భారతదేశం సంపూర్ణ ఆరోగ్యవంతమైన దేశంగాను స్వచ్ఛభారత్‌గా తీర్చిదిద్దడానికి ప్రజలు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు, వికాస్ ప్రిన్సిపాల్ అమీత్, ఎఒ రాము, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

ప్రజాశక్తి-రామకుప్పం:

జాతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే జన్మదినం పురష్కరించుకుని బుధవారం రాత్రి పలువురు మహిళాటీచర్లను టిఎన్‌యుఎస్ ఆద్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రెస్కోచైర్మెన్ మునిరత్నం, ఎంపిపి హేమలతాంజనేయరెడ్డి, జడ్‌పిటిసి మునస్వామి మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి ఆశయాలను,భోదనలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అప్పుడే విద్యార్థుల అభివృద్ధికి కృషి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న 32 మంది మహిళా టీచర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీతాపతి, చిన్నికృష్ణ, చలపతి, ఎంఇఓ ధనరాజ్, సత్యనారాయణశెట్టి, ఇంద్రప్రకాష్‌రెడ్డి, విజయకుమార్ ,గోవిందరాజులు, రామక్రిష్ణ, రాజేంద్ర, కరీంముల్లా తదితరులు పాల్గొన్నారు.

పాత ఇళ్లకు హౌసింగ్ బిల్లులు

ప్రజాశక్తి-కురబలకోట

పునాది, గోడలు, మోల్డింగ్‌లతో పాటు ఆయా దశలలో ఉన్న ఇండ్లకు హసింగ్ కింద రూ.1.5లక్షల వరకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని హౌసింగ్ ఎఇ ధీనదయాల్‌రాజ్ తెలిపారు. గురువారం మట్లివారిపల్లెలో జన్మభూమిలో ఆయన మాట్లాడుతూ 2014 తరువాత కట్టుబడిన వాటికి ఈ అవకాశం ఉందన్నారు. తెల్లరేషన్‌కార్డు ఆధార్‌కార్డు కలిగి ఇంతకు మందు పక్కా ఇండ్ల కలిగిన వారు ఈ అవకాశం వినియోగించుకోవచ్చునన్నారు. పక్కా ఇండ్లను త్వరితి గతిన పూర్తి చేయాలన్నా సంకల్పంతో తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఆర్థిక స్థోమత లేక అసంపూర్తిగా నిలిపేసిన ఇండ్లకు కూడా హౌసింగ్ గృహ నిర్మాణ శాఖ కింద బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. విఆర్‌ఓ, పంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసిన ఇండ్లను పరిశీలించి బిల్లులు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

దళితులపై దాడికి నిరసనగా ధర్నా

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్:


ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

కోరేగావ్ నందు మహార్ విజయోత్సవాలలో మనువాద సంస్థలు, దళితుల ఐక్యతను ఓర్వలేక దాడులు జరిపి ఆస్తి, ప్రాణ నష్టాన్ని కలుగచేసిన సంఘటనలపై నిరసనలు తెలుపుతూ గురువారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యమలా సుదర్శనం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నేడు కుల వివక్షలతో అనేకమందిని హత్య చేయడం, మహిళల పట్ల కిరాతకంగా వ్యవహరించడం, సాంఘీక బహిష్కరణలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని ఆరోపించారు. వీటన్నింటిపైన పాలకులు ఉదాసీనంగా వ్యవహరించడం విచారకరమని ఇకనైనా చట్టాన్ని ఉపయోగించి దళితుల మానప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వీరభద్ర, జిల్లా కార్యదర్శి చంద్రయ్య, డివిజన్ కన్వినర్ మల్లెల మోహన్, రాష్ట్ర కార్యదర్శి రామచంద్రతో పాటు పలువురు పాల్గొన్నారు.

రేపు గేట్ కళాశాలలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-తిరుపతి సిటి

గేట్ కళాశాలలో ఈ నెల 6న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ఛైర్మన్ తమ్మినేని వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయలచెరువు రోడ్డులోని చిగురువాడ వద్దనున్న గేట్ కళాశాలలో మల్టీనేషనల్ కంపెనీలచే జాబ్‌మేళా చేపట్టామని, ఇందులో ప్రముఖ కంపెనీలైన జెన్‌పాక్ట్, మెయిన్‌టె ఇండియా, ఎస్‌బిఐ(క్రెడిట్‌కార్డ్ ఎగ్జిక్యూటివ్), వెర్‌టెక్స్ కంపెనీలలో పని చేసేందుకు డిగ్రీ అర్హత కలిగినవారు జాబ్‌మేళాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఘనంగా గోపాలక్రిష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-రేణిగుంట

మండలంలోని మనసున్న మహారాజు వి ఎస్ గోపాలక్రిష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన అభిమానులు, స్నేహితులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రేణిగుంట గాంధీ విగ్రహం వద్ద మురళి రాయల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అలాగే పట్టణంలోని అక్షయ క్షేత్రం, మంచినీళ్ల గుంట వద్దనున్న ప్రాథమిక పాఠశాల, విద్యార్థుల నడుమ కేక్‌కట్ చేసి పాఠశాలకు గ్యాస్‌స్టౌవ్ , కుక్కర్లను పంపిణీ చేశారు.అలాగే విద్యార్థులకు పండ్లు, స్వీట్లు, వంట సరుకులు, దుప్పట్లు వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు పాల్గొన్నారు.

ఆగమశాస్త్రంలో హరిలాల్‌కు పిహెచ్‌డి

ప్రజాశక్తి-తిరుపతి సిటి



వి ద్యా ్య వీ ం.ˇ ం లో ని ఆగమవిభాగంలో పరిశోధక విద్యార్థి కొర్ర హరిలాల్‌కు పిహెచ్‌డి ప్రదానం చేసినట్లు ఆ విభాగం అధిపతి విష్ణు భట్టాచార్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆచార్యులు డాక్టరు వేదాన్తం విష్ణు భట్టాచార్యుల పర్యవేక్షణలో 'శాండిల్య సంహితం న్తర్గతస్య భక్తి ఖండస్య సమీక్షాత్మకం అధ్యయనం' అనే అంశంపై పరిశోధన పత్రం సమర్పించినందుకు పిహెచ్‌డి ప్రదానం చేసినట్లు పేర్కొన్నారు.

హేమశేఖర్‌కు డాక్టరేట్



ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఎస్‌వియు ఇఇఇ విభాగానికి చెందిన హేమశేఖర్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొఫెసరు లక్ష్మీదేవి పర్యవేక్షణలో 'కంపుటేషనల్ ఇంటిలిజెన్స్ టెక్నీక్యూస్ టు ఇంప్రోవ్ ది ఫెర్ఫామెన్స్ ఆఫ్ పవర్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ యూజింగ్ ఫ్యాక్ట్ డివైజ్' అనే అంశంపై పరిశోధన పత్రం సమర్పించినందుకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పేర్కొన్నారు.

జగన్ మద్దతుగా వైసిపి నాయకుల పాదయాత్ర

ప్రజాశక్తి-గంగవరం

జగన్ చేపట్టిన ప్రజాసంకల్పయాత్రకు సంఘీభావం గా గంగవరం మండలం కొత్తపల్లి పంచాయితీ సర్పంచ్ గిరిరాజారెడ్డి ఆద్వర్యంలో 200 మంది కార్యకర్తలు పాదయాత్రకు గురువారం బయలుదేరివెళ్లారు.వీరికి నియోజకవర్గ కో-ఆర్డినేటరు సివికుమార్,మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి,మాజీ జడ్‌పిటిసి ప్రహ్లాదలు అభినందనలు తెలిపి పాదయాత్రను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు మండీసుధా,చంద్రప్ప,వైస్‌ఎంపిపి ఉదయ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

కుప్పం: నియోజకవర్గంలోని నాలుగు మండలాలనుండి వైఎస్‌ఆర్‌సిపి నాయకులు,కార్యకర్తలు కుప్పం వైసిపి ఇన్‌చార్జి చంద్రమౌళి ఆద్వర్యంలో జగన్ పాదయాత్రలో పాల్గొనటానికి గురువారం భారీగా జనం తరలివెళ్ళారు.జగన్ వెంట మేము వుంటామని సుమారు 3 వేలమంది కార్యకర్తలు 200 సుమోలు, 2 లారీలు, 3 బస్సులలో స్వచ్ఛందంగా తరలి వెళ్ళారు. విషయం తెలుసుకున్న వైఎస్‌జగన్ కుప్పం వైఎస్‌ఆర్‌సిపి కార్యకర్తలతో ప్రత్యేకంగా ఆయన మాట్లాడుతూ కుప్పం నుండి వైఎస్‌ఆర్ గెలుపు సాధించు కోవాలని చంద్రమౌళిని గెలిపించినట్లయితే కేబినేట్ లో మంత్రి పదవి ఇస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కె.కన్నన్, శరవణ, రవి, క్రిష్ణమూర్తి, విజయ్, మునస్వామి, రంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్ ఓపీ వివరాలు


టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వర వైద్యవిజ్ఞాన సంస్థ ఓపి వివరాలు. ఓపి సమయం ఉ॥7 నుంచి 11గంటల వరకు, ప్రతి ఆదివారం ఓపికి సెలవు దినం.

గది నెంబరు	విభాగం పేరు	ఓపి రోజు
11	రక్తనమునాలు సేకరణ కేంద్రం	ప్రతి రోజు
16, 17	సీటీ సర్జరీ	ప్రతి రోజు
18, 19	కార్డియాలజీ(గుండె వ్యాధులు)	ప్రతి రోజు
21, 22, 23	న్యూరాలజీ	ప్రతి రోజు
25, 26	మెడిసిన్	ప్రతి రోజు
29	హెమటాలజీ	ప్రతి రోజు
35,36,37	నెఫ్రాలజీ	సోమ, బుధ, శుక్రవారం
39, 40	ఎండోక్రినాలజీ	ప్రతిరోజు
41	సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ	ప్రతి రోజు
27, 28	న్యూరో సర్జరీ	సోమ, బుధ, శుక్రవారం
31	జనరల్ సర్జరీ, రుమటాలజీ	సోమ, బుధ, శుక్రవారం
39	ప్లాస్టిక్ సర్జరీ	సోమ, బుధ, శుక్రవారం
31	సర్జికల్ ఆంకాలజీ	మంగళ, గురు, శనివారం
32	మెడికల్ ఆంకాలజీ	మంగళ, గురు, శనివారం
28	రేడియేషన్ ఆంకాలజీ	మంగళ, గురు, శనివారం

ప్రత్యేక ఓపి సేవలు

32	బ్రెస్ట్ క్లినిక్	సోమవారం
25, 26	చెస్ట్ క్లినిక్	సోమ, శనివారం
39, 40	జువైనెల్ డయాబెటిక్ క్లినిక్	ప్రతి నెల రెండో శనివారం
39, 40	ఎండోక్రినాలజీ	మంగళవారం
25, 26	రుమటాలజీ క్లినిక్	మంగళ, గురు, శనివారం
39, 40	మాస్టర్ హెల్త్ చెకప్	ప్రతి రోజు

సాయంత్రం 3 నుంచి 6 గంటల వరకు ప్రత్యేక ఓపి సేవలు

18, 19	కార్డియాలజీ	ప్రతి రోజు

ఆదివారం ఉచిత ఓపి సేవలు

39, 40	డయాబెటిక్	పతి నెల రెండో ఆదివారం
21, 22	ఎపిలెప్సీ	ప్రతి నెల మూడో ఆదివారం
18, 19	హైపర్‌టెన్షన్ క్లినిక్	ప్రతి నెల నాల్గో ఆదివారం

శ్రీపద్మావతి మహిళా వైద్యకళాశాల అనుబంధంగా....

స్విమ్స్ ఓపిడి విభాగంలో ...

(దంత వైద్యం, ఊపిరితిత్తుల వ్యాధులు,
టిబి, శ్వాసకోశవ్యాధులు, స్పీచ్ థెరఫీ) ప్రతి రోజు.

300 పడకల శ్రీపద్మావతి మహిళా వైద్యకళాశాలలో....

మెడిసన్ నాల్గో యూనిట్	సోమ, బుధ, శుక్రవారం.
స్త్రీ వ్యాధులు, ప్రసూతి వైద్య విభాగం	ప్రతి రోజు
ఈఎన్‌టి(చెవి, ముక్కు, గొంతు)	ప్రతి రోజు
డెర్మటాలజీ(చర్మవ్యాధుల విభాగం)	ప్రతి రోజు
పిడియాట్రి (చిన్నపిల్ల వైద్య విభాగం)	ప్రతి రోజు
సైకియాట్రి (మానసిక వైద్య విభాగం)	ప్రతి రోజు

స్విమ్స్ టెలిఫోన్ ఎక్సేంజ్(పిబిఎక్స్) - 0877 2287777
స్విమ్స్ క్యాజువాలిటీ నెంబరు-0877 2288888, 0877 2286388
స్విమ్స్ రిసెప్షన్ నెంబరు - 0877 2287740

బోర్డులకే పరిమితమైన 4 శాతం కమీషన్ విధానం

ఫిర్యాదులు వస్తేగాని స్పందించని అధికారులు
పర్యవేక్షణ లోపంతో అధికంగా కమీషన్లు వసూళ్లు చేస్తున్న మండీ యజమానులు



గేట్లకే పరిమితమైన 4 శాతం కమీషన్ విధానం

ప్రజాశక్తి-మదనపల్లె రూరల్: స్థానిక నీరుగట్టువారిపల్లెలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టమోటా మార్కెట్‌లో రైతులు తీసుకువచ్చే టమోటాలకు మండీ యజమానులు నాలుగు శాతం కమీషన్ వసూలు చేయాల్సి ఉండగా 10 శాతం వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అయితే అధికారులు, పాలకపక్షం అధికశాతం కమీషన్లను వసూలు చేస్తున్నా మండీ యజమానులపై ఎలాంటి చర్యలను తీసుకోవడం లేదని కేవలం బాధిత రైతులు ఫిర్యాదు చేస్తే గానీ వారిపై చర్యలు తీసుకున్న ఆనవాళ్ళు ఏమీ లేదు. అధికారుల పర్యవేక్షణా లోపంతో మండీ యజమానులు వ్యవహరిస్తూ అన్యాయం



పది శాతం కమీషన్ వసూలు చేస్తున్న దృశ్యం

చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. అధికారులు మాత్రం 4 శాతం మించి కమీషన్ వసూలు చేస్తే చర్యలు తప్పవని, కేవలం మార్కెట్ యార్డ్ ప్రధాన గేట్లకు, మరికొన్ని చోట్ల 4 శాతం కమీషన్ మాత్రమేనని బోర్డులు మాత్రం అమర్చి చేతులు దులుపుకుంటున్నారు. రైతుల నుండి మండీ యజమానులు పెద్ద ఎత్తున కమీషన్లు వసూళ్లు చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడానికి కారణం వారి నుండి ముడుపులు అందడమేనని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో వ్యవసాయ శాఖా మంత్రి వర్యులు పత్తిపాటి పుల్లారావు వ్యవసాయ మార్కెట్‌ను పరిశీలించి 4 శాతం మాత్రమే కమీషన్ వసూలు చేసేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కానీ మదనపల్లె మార్కెట్ యార్డ్ నందు అధికారులు, పాలక మండలి పట్టించుకున్న పాపానపోలేదు.

కానరాని మౌలిక వసతులు: మార్కెట్ యార్డ్‌లో కనీసం మౌలిక వసతులు కూడా లేవు. రైతుల కోసం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామంటూ నాయకులు, ఇటు పాలకవర్గం పదేపదే చెప్తున్నారు. కానీ వాటి రూపకల్పనకు ఏ అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ కృషి చేసిన పాపానపోలేదు. గతంలో లక్షలు ఖర్చు పెట్టి నిర్మించిన షెడ్‌లను వ్యాపారులకు కేటాయించారు. రైతులు తీసుకువచ్చిన టమోటా క్రేట్లు పెట్టుకోవడానికి చోటు లేక మండుటెండలో పెట్టే పరిస్థితి ఏర్పడింది. మార్కెట్ యార్డ్ నందు తాగునీటి వసతి కూడా లేదని వాపోతున్నారు. కనీసం రాత్రిల్లో ఒక్క రోజు ముందుగా టమోటాలను తీసుకువచ్చిన రైతులు పడుకోవడానికి విశ్రాంతి గది కూడా లేని దుస్థితి. ఇకనైనా అధికారులు, పాలక వర్గం పట్టించుకుని 4 శాతం కమిషన్ అమలు అయ్యే విధంగా చూడాలని రైతులు కోరుతున్నారు.

పెట్టుబడి కూడా చేతికి రావడం లేదు

మదనపల్లె టమోటా మార్కెట్ యార్డ్ పెద్దదని అనంతపురం నుంచి తాము పండించిన టమోటాలను ఇక్కడికి తీసుకువస్తే ఇక్కడ పదిశాతం గేట్ వసూలు చేస్తున్నారని ఇదేంటని అడిగితే సరుకును వెనక్కు తీసుకుపో అంటూ దురుసుగా మాట్లాడుతున్నారు. ఇక ఏమీ చేయలేని స్థితిలో పది శాతానికే సరుకును యజమానులకు అప్పగిస్తున్నారు. **-సోమేశ్వర్‌రెడ్డి, అనంతపురం జిల్లా రైతు**

విశ్రాంతి గదులు కూడా లేవు

ఒక్క రోజు ముందుగా టమోటాలను తీసుకువస్తే మార్కెట్ యార్డ్‌లో విశ్రాంతి తీసుకోవడానికి గదులు కూడా లేవు. సరుకు అమ్ముడు అయ్యే వరకూ పోలేక ఇక్కడే రాత్రిల్లో నిద్ర మేల్కుని అనారోగ్యాలకు గురవుతున్నాము. **-వెంకటరమణారెడ్డి**

సమస్యల పరిష్కారమే ధ్యేయం

ప్రజాశక్తి-కలికిరి: రాష్ట్రంలో సమర్థవంతమైన నాయకుడు ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని భారీ పరిశ్రమశాఖ మంత్రి ఎన్.అమరనాథరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గుట్టపాల్యం పంచాయతీ కస్బల్లో జరిగిన జన్మభూమి, మన ఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి వేదికపై నాయకులు, అధికారులు ఉండటంతో ప్రజల సమస్యలు తొందరగా పరిష్కారం అవ్వడానికి ఆస్కారం ఉంటుందన్నారు. రైతులకు వడ్డీలేని రుణాలు రూ.95కోట్లు వడ్డీలేని రుణాలు రైతుల ఖాతాల్లోకి వేయడానికి సిద్ధంగా ఉందన్నారు. అలాగే దీపం పథకం కింద 100 శాతం కనెక్షన్లు ఇస్తున్నారని మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి మరుగుదొడ్లు నిర్మించి ఇస్తున్నారని అన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ కిషోర్‌కుమార్‌రెడ్డి, ఎంఎల్‌సి దొరస్వామి, టిడిపి జిల్లా ఇన్‌చార్జ్ పులిపర్తి నాని, మాజీ ఎంఎల్ఎ శ్రీనాథ్‌రెడ్డి, మాజీ ఎంఎల్‌సి నరేష్, మాజీ ఇన్‌చార్జ్ ఇక్బాల్‌అహ్మద్, సబ్ కలెక్టర్ వెట్రిసెల్వి, జెడ్పిటిసి మాలతీ, ఎంపిపి నాగభూషణరెడ్డి, రియాజ్, సర్పంచ్ రూపారాణి, నాయకులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

రాష్ట్రంలోనే బ్లడ్‌బ్యాంక్ మొదటి స్థానంలో ఉండడం సంతోషం
ప్రభుత్వాస్పత్రిని పరిశీలించిన మంత్రి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్: మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి అమరనాథరెడ్డి అన్నారు. గురువారం మదనపల్లె ప్రభుత్వాస్పత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే మదనపల్లె ఆస్పత్రిలో ఉన్న బ్లడ్‌బ్యాంక్ మొదటి స్థానంలో ఉండడం సంతోషంగా ఉందన్నారు. మదనపల్లె, తంబళ్ళపల్లె, పుంగనూరు నియోజకవర్గాల నుండి ఆస్పత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆస్పత్రిలో సమస్యలు ఉంటే ఆరోగ్యశాఖ మంత్రితో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఆస్పత్రిలోని సమస్యలు, డాక్టర్లు, నర్సులు అందుబాటులో ఉంటారా లేదా, వారి సేవలు బాగున్నాయా లేదా అని రోగులను అడిగా తెలుసుకొన్నారు. రోగుల పట్ల మర్యాదపూర్వకంగా ఉండాలని డాక్టర్లు సమయపాలన పాటించాలని హెచ్చరించారు. మంత్రి వెంట సబ్‌కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎంఎల్‌సి రాజసింహులు, టిడిపి జిల్లా ప్రెసిడెంట్ నాని, మాజీ ఎంఎల్‌సి బి.నరేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంఎల్ఎ దొమ్మలపాటి రమేష్, మున్సిపల్ చైర్మన్ కొవదలి శివప్రసాద్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ పోతుల విజయ్‌కుమార్, సూపరింటెండెంట్ రాంమూర్తినాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రోగులతో మాట్లాడుతున్న మంత్రి

గత జన్మభూమిలో ఇచ్చిన అర్జీలెక్కడ..!

రామసముద్రం: మండలంలోని ఆర్ నడింపల్లె, కాపుల్లె పంచాయతీల్లో గురువారం జన్మభూమి, మా-ఊరు కార్యక్రమం ఎంపిడిఓ వెంకటసిద్ధయ్య అధ్యక్షతన నిర్వహించారు. పంచాయతీలో పింఛన్లు, కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ వెంకటరమణ, కృష్ణంరాజు, సర్పంచ్ వెంకటప్ప, ఎంపిటిసి గంగప్ప, కాపుల్లె సర్పంచ్ వెంకటరమణ, కృష్ణమూర్తి, గ్రామస్తులు పాల్గొన్నారు.





చిన్నగొట్టిగల్లు: గురువారం చిన్నగొట్టిగల్లు మండలంలోని ఎగవూరు, దిగవూరు గ్రామాల్లో జన్మభూమి, మా-ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సభలో సర్పంచ్ సి.దేవప్రసాద్ మాట్లాడుతూ గత జన్మభూమిలో ప్రజలు ఇచ్చిన అర్జీలకే దిక్కులేదని ఇప్పటి వరకు పరిష్కరించలేదని, ఇప్పుడు మళ్లీ అర్జీలు తీసుకుంటున్నారని సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జ్యోతిరాములు, వైస్ ఎంపిపి మునిలక్ష్మీ, జెడ్పిటిసి శోభామోహన్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ శివకుమార్, కోఆప్షన్ మెంబర్ కదీర్‌అహ్మద్, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ వెంకటరత్నం, తహశీల్దార్ భాగ్యలక్ష్మీ, హోమియో వైద్యాధికారులు, అన్ని శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

పెద్దమండ్యం: మండలంలోని పాపేపల్లె పంచాయతీ, సి.గొల్లపల్లె పంచాయతీల్లో సర్పంచులు నాగ నరసింహనాయుడు, హుసేన్‌బీల ఆధ్వర్యంలో గురువారం జన్మభూమి, మా-ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సిద్ధవరం ప్రసాద్, ఎంపిడిఓ శ్రీధర్‌రావు, ఎంఆర్ఓ మహేశ్వరీబాయి, ఎంపిటిసిలు, టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కురబలకోట: మట్లివారిపల్లె సర్పంచ్ రుద్ర సరస్వతి బాలక్రిష్ణ, జెడ్పిటిసి ధనలక్ష్మిల ఆధ్వర్యంలో గురువారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి శీతి భూమిరెడ్డి, ఎంపిడిఓ క్రిష్ణమ్మ, ఇఓఆర్‌డి దీలీప్, ఎపిఓ మంజుల, హౌసింగ్ ఎఇ దీనదయాల్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శివకుమారి, డాక్టర్ చందనప్రియ, డాక్టర్ సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

తంబళ్ళపల్లె: మండలంలోని గుండ్లపల్లెలో జరిగిన గ్రామసభ రసాభాసగా మారింది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేయాల్సి వచ్చింది. గురువారం ఉదయం గ్రామసభ ప్రారంభం కాగానే ఎంపిడిఓ రామకృష్ణ మాట్లాడుతుండగా పలువురు రైతులు గ్రామసభలోకి వెళ్లి చిన్నేరు ప్రాజెక్టు ముంపు రైతులకు నష్టపరిహారం చెల్లించలేదని ఆందోళన చేశారు. అధికారులకు, రైతులకు మధ్య వాగ్వివాదం జరగడంతో పోలీసులు జోక్యం చేసుకుని రైతులను శాంతపరిచారు. శాంతింపచేయడంతో సమస్య సద్దుమనిగింది. ఈ కార్యక్రమాల్లో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, తహశీల్దార్ సురేష్‌బాబు, సర్పంచ్‌లు లక్ష్మీనారాయణనాయుడు, రమణమ్మ, ఎఒ లీలాకుమారి, ఎపిఎం రవికుమార్, డాక్టర్ చైతన్య, మండల స్థాయి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



జూనియర్ కళాశాలకు రూ.5 లక్షల వితరణ

ప్రజాశక్తి-తంబళ్ళపల్లె: తంబళ్ళపల్లె జూనియర్ కళాశాలకు బెంగళూరు, మదనపల్లె రోటరీ క్లబ్ సహకారంతో సుమారు రూ.5లక్షల ఖర్చుతో విద్యార్థులకు మరుగుదొడ్లు ఉచితంగా నిర్మించి ఇచ్చినట్లు ప్రిన్సిపల్ మహబూబ్‌బాష తెలిపారు. రెండు అదనపు గదులకు మల్లయ్య కొండ మాజీ చైర్మన్ కనిగొండ మద్దిరెడ్డి సహకరించారన్నారు. కళాశాల అభివృద్ధికి సహకరించిన కళాశాల కన్వీనర్ రామచంద్రారెడ్డికి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు జనార్ధన్, శకుంతలమ్మలుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు విజయకుమారి, సుందరం, అశోక్, గీతాశెట్టి, శైలజ, శేషాద్రి, మూర్తి, శంకర్, నిస్సార్‌అహ్మద్, లెక్చరర్ వెంకటరమణ, కాంట్రాక్టర్ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దర్గాలో అన్నదానం

ప్రజాశక్తి-కలకడ: మండల కేంద్రం కలకడ జికె రోడ్డులోని మాబు సుభాని దర్గాలో 2రోజుల పాటు జరిగే ఉరుసు ఉత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల ముస్లిం ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా మేళ తాళాలు, డప్పులు, వాయిద్యాలు, బాణాసంచాల నడుమ ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకు వచ్చి ప్రార్థనలు నిర్వహించారు. ఈ ఉత్సవాన్ని కులమతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం నిర్వహించడం విశేషం.

వెలుగు దివ్వె బ్రెయిలీ

ప్రజాశక్తి-మదనపల్లెఅర్బన్: స్థానిక రాజీవ్‌నగర్‌లో వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.మౌలాలి ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ 209వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా బ్రెయిలీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ కె.ప్రభాకర్‌రెడ్డి, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.మౌలాలి, భవిత సెంటర్ స్పెషల్ టీచర్ నాగేంద్రప్రసాద్, రవికుమార్, సునీల్, సయ్యద్‌బాష, బుజ్జమ్మ, షర్మిల తదితరులు పాల్గొన్నారు.

నీటిశుద్ధి యంత్రం వితరణ

ప్రజాశక్తి-వాల్మీకిపురం: స్థానిక పివిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చిత్తూరుకు చెందిన స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో (ఆర్‌వోప్లాంట్) నీటిశుద్ధియంత్రంను గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పద్మలత మాట్లాడుతూ విద్యార్థుల కోసం స్పందన ఫౌండేషన్ రూ.54వేలు విలువ చేసే (ఆర్‌వో ప్లాంట్) నీటిశుద్ధియంత్రంను కళాశాలకు వితరణగా అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ యజమాన్యం శ్యామలదేవి, అధ్యాపకులు రాధాక్రిష్ణ, మదనమోహన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మురళి, తదితరులు పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్ ప్రవేశానికి దరఖాస్తులు

ప్రజాశక్తి-తంబళ్ళపల్లె: మండలంలోని మోడల్ స్కూల్ నందు ఆరవ తరగతి ప్రవేశానికి నేటి నుంచి 16వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ వెంకటేష్ తెలిపారు. ఓబిసిలు రూ.100లు, ఎస్సీ, ఎస్టీలు రూ.50లు రుసుముతో మీ సేవ లేదా నెట్ సెంటర్ల వద్ద దరఖాస్తులు చేసుకోవచ్చుని తెలిపారు. ఏప్రిల్ 8వ తేదీన రాత పరీక్ష ద్వారా ఎంపిక జరుగుతుందన్నారు. ఇతర వివరాల కొరకు ప్రిన్సిపల్ 9959852077 ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు.

స్వచ్ఛ భారత్‌పై ర్యాలీ

ప్రజాశక్తి-పెద్దమండ్యం: స్వచ్ఛ భారత్‌పై గురువారం స్థానిక జెడ్పి హైస్కూల్ విద్యార్థులు పాఠశాల నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో మానవహారం ఏర్పాటు చేశారు. విద్యార్థులు ర్యాలీలో ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకుని వాడుకోవాలని నినాదాలు చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీధర్‌రావు, ఎంఈఓ మనోహర్, పాఠశాల హెచ్ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కలకడ: ప్రజాశక్తి 2018 క్యాలెండరును పీలేరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి ఆయన కుమారుడు నల్లారి అమరనాథరెడ్డిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విలేకరులు సి.సుఫి, డేవిడ్‌కుమార్, మాజీ జడ్‌పిటిసి కృపాకర్‌రెడ్డి, ఎంపిపి శ్యామలా కాంతారావ్, ఎంపిటిసి జనార్ధన్, సర్పంచ్‌లు జనార్ధన్‌నాయుడు, రంగీన్ జిలాని భాష, మాజీ సర్పంచ్ ఫైరోజా షబ్బీర్ అహ్మద్, రామమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

బాధితులకు నష్టపరిహారం చెల్లించండి : కెవిపిఎస్

ప్రజాశక్తి-పాకాల

జాతీయ రహదారి విస్తరణలో ఇండ్లు కోల్పోయిన కొనప్పరెడ్డిపల్లి దళితవాడ గ్రామస్థులకు ఇంటి స్థలాలతో పాటు నష్టపరిహారం చెల్లించాలని జిల్లా కెవిపిఎస్ గౌరవ అధ్యక్షులు మధుసూదన్‌రావు జన్మభూమిలో అధికారులకు వినతి పత్రం అందించారు. గురువారం సామిరెడ్డిపల్లిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో అర్హులైన్ల జాతీయ రహదారి విస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారికి ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఆర్థికసహాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తోటపల్లి వద్ద చిత్తూరు, తిరుపతి మధ్య నడిచే ఆర్‌టిసి బస్సులు నిలపాలని కోరారు. పాకాల ప్రభుత్వ ఆస్పత్రిని అప్‌గ్రేడ్ చేసి 24 గంటల ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

10న కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కొరుతూ ఈనెల 9వ తేది తాలుకా కేంద్రాల్లో ధర్నాలు, 10న కలెక్టరేట్ వద్ద మహాధర్నా నిర్వహించాలని పెన్షనర్స్ సాధన సమితి తీర్మానించింది. గురువారం స్థానిక ఎన్‌జిఒ హౌంలో జెఎసి నాయకులు సిపిఎస్ విధానం రద్దు కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ సాధన సమితి జిల్లా కన్వీనర్‌గా క్రిష్ణమ్మనాయుడు, కమిటీ సభ్యులుగా పురుషోత్తం, జవి.రమణ, కుమారస్వామి యాదవ్, చంగల్‌రాయ మందడి, వెంకటరత్నం, రవీంద్రారెడ్డి, సమీర్, లోకేష్‌బాబు, రాఘవులులను నూతన కమిటీగా ఎన్నుకున్నారు.

ఎల్ఐసి ఆవిర్భావ దినోత్సవం


రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్

ఎల్ఐసి అధికారుల అసోసియేషన్ పౌండేషన్ డే సందర్భంగా స్థానిక పట్టణంలో ఎల్ఐసి అధికారుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక పుత్తూరు ప్రభుత్వ హస్పిటల్‌లో రెట్టెలు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4వ తేది జనవరి 1958వ సంవత్సరంలో సంఘం ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రభావతి, నరసింహులు, యానాది శెట్టి, నాదముని, ఆచారి, భగవాన్ వెంకటముని, హేమభూషణం, రమాదేవి పాల్గొన్నారు.

ప్రజాదరణ చూడలేకే జగన్‌పై నిందలు

జడ్‌పిటిసి గుణశేఖర్‌మొదలి

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు

వైసిపి అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న ప్రజాసంకల్పయాత్రలో ప్రజాదరణ చూసి అధికారపార్టీ నాయకులు ఓర్వలేకపోతున్నారని జడ్‌పిటిసి గుణశేఖర్‌మొదలి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వైసిపి నాయకులు జగన్ పాదయాత్రపై కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి మాట్లాడుతూ ఈనెల 9న పూతలపట్టు మండలం పోలవరం నుండి ప్రారంభం కానున్న ప్రజాసంకల్ప యాత్రకు మండలం నుండి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. అలాగే 9న ఉదయం 10 గంటలకు మండల కేంద్రం నుండి భారీ ర్యాలీగా వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రగతి, నియోజకవర్గ అధికార ప్రతినిధి బాబురెడ్డి, పిఎసిఎస్ ఉపాధ్యక్షులు బాబునాయుడు, వైస్ఎంపిపి ఏకాంబరం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మోసెస్‌లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పిటిసి

రూ.400 కోట్లతో తిరుపతి రైల్వేస్టేషన్ అభివృద్ధి

ప్రజాశక్తి-తిరుపతి సిటి



తిరుపతి రైల్వే స్టేషన్‌ను పరిశీలిస్తున్న రైల్వే జిఎం వినోద్ కుమార్ యాదవ్

తిరుపతి రైల్వేస్టేషన్‌ను 400 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు రైల్వే జిఎం వినోద్‌కుమార్ యాదవ్ తెలిపారు. తిరుపతి పర్యటనలో భాగంగా నెల్లూరు, తిరుపతి రైల్వే స్టేషన్ అభివృద్ధిపై ఆర్‌ఎల్‌డిఎ, ఎన్‌బిసిఎల్ ప్రతినిధులతో గురువారం తిరుపతిలో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి రైల్వేస్టేషన్ పరిధిని మరింత పెంచి 6 లక్షల చదరపు అడుగుల విస్తర్ణలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ప్రస్తుతం ఉన్న రైల్వేస్టేషన్‌కు దక్షిణంపక్క టిటిడి రెండో సత్రాల వైపు 5లక్షల 50వేల చదరపు అడుగులు, ఉత్తరంపక్క 50వేల చదరపు అడుగుల విస్తర్ణలో అభివృద్ధి చేస్తామన్నారు. ఇందుకు 400 కోట్ల రూపాయలను వెచ్చించేందుకు నిర్ణయించామన్నారు. దక్షిణం వైపు 8 అంతస్తుల నూతన భవనాన్ని ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మిస్తామన్నారు 104, 106 రైల్వే క్రాస్ (వెంకటేశ్వర థియేటర్, ఆర్‌సి రోడ్డు) గేట్ల స్థానంలో అండర్‌బ్రిడ్జి, ఫ్లైఓవర్ నిర్మాణంపై చర్చించామన్నారు. వెంకటేశ్వర థియేటర్ వద్దనున్న గేటు వద్ద అండర్‌బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే నిధులు వెచ్చించాలన్నారు. వెంకటేశ్వర థియేటర్ గేటుకు అటు పక్క రిలయన్స్‌మార్టు వద్ద ఓవర్‌బ్రిడ్జి, ఇటు పక్క డిఆర్ మహల్ రోడ్డులో అండర్ బ్రిడ్జి ఉందని, 500 మీటర్ల లోపు ఈ రెండు ఉండడంతో మధ్యలో ఇంకో బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే నిబంధనలు అంగీకరించవన్నారు. అందుకే ఆ బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఆర్‌సి రోడ్డు గేటు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణానికి 50శాతం రైల్వే, 50శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులు వెచ్చించాల్సి ఉందన్నారు. ఈ రెండు గేట్ల వద్ద ప్రత్యామ్నాయాలు ఏర్పాటు చేసేందుకు సుమారు 24 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని తెలిపారు. ఆర్‌సి గేటుకు సంబంధించిన త్వరలో టెండర్లు పిలుస్తామని, రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే వెంకటేశ్వర థియేటర్ గేటు వద్ద కూడా పనులకు కూడా టెండర్లు పిలుస్తామన్నారు. ఇప్పటికి తాను తిరుపతి రైల్వేస్టేషన్‌కు మూడు సార్లు వచ్చి ఇక్కడ పరిస్థితులను తెలుసుకున్నానని తెలిపారు. తిరుపతి రైల్వే స్టేషన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ సమావేశంలో ఆర్‌ఎల్‌డిఎ వైస్ చైర్మన్ రాఖేష్ గోయల్, ఎన్‌బిసిసి జిఎం ఎంకె.చావ్లా, ఐఆర్‌ఎస్‌డిఎ శ్రీధర్, పిసిసిఎం గుణశేఖర్, డిఆర్‌ఎం వి.ప్రతాప్‌సింగ్, అధికారులు పాల్గొన్నారు.

జిఎంను కలిసిన ఎంఎల్ఎ

తిరుపతి రైల్వేస్టేషన్ అభివృద్ధి విషయమై తిరుపతి ఎంఎల్ఏ సుగుణమ్మ, తుడా చైర్మన్ నరసింహయాదవ్ రైల్వే జిఎంను గురువారం కలిశారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్‌లో త్వరలో ప్రారంభిస్తున్న అభివృద్ధి పనులను జిఎం వారికి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు దంపూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దళితులకు భూ పట్టాలు ఇవ్వాలి

జన్మభూమిలో అధికారులను సిపిఎం నాయకుల నిలదీత
జిల్లాలోనే మొట్టమొదటిసారి పట్టాలివ్వాలని తీర్మానం
దళిత హక్కులను వివరించిన సిఐ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్

వెత్తలతడుకు దళితుల భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు అధికారులను నిలదీశారు. గురువారం మండలంలోని వెత్తలతడక గ్రామంలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ 1975లో ఫారెస్టు సెటిల్‌మెంట్ అధికారి ఇతర కులాలకు పట్టాలు ఇచ్చి, దళితులకు మాత్రం పట్టాలు ఇవ్వకుండా వివక్ష చూపారన్నారు. జిల్లా కలెక్టర్, ఆర్‌డిఒ ఆదేశాలు ఇచ్చినప్పటికీ పట్టాలు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. నోడల్ అధికారి ఫారెస్ట్ అధికారులను సభకు రమ్మంటే ఫారెస్ట్ అధికారులు గైర్హాజరవ్వడం మంచి పరిణామం కాదన్నారు. దీన్ని బట్టీ ఫారెస్ట్ అధికారులు దళితులపై వ్యవహరిస్తున్న తీరు ఏపాటిదో అర్థమవుతోందన్నారు. అనంతరం సిఐ కొండయ్య మాట్లాడుతూ దళితులకు ఫారెస్ట్‌పై గల హక్కులను వివరించారు. దళితులకు ఆ ఫారెస్టు భూములపై హక్కులేదనడం సమంజసం కాదన్నారు. అనంతరం సిపిఎం నాయకులు టి.శ్రీనివాసులు మాట్లాడుతూ దళితులనే కారణంగా గృహాలు కానీ, కార్పొరేషన్ లోన్లు, డ్వాక్రా సంఘాల లోన్లు కానీ ఇవ్వలేదని, చివరకు జన్మభూమి సభలు కూడా దళితవాడలో జరపక అగ్రకులాలు ఎక్కడ చెబితే అక్కడే నిర్వహిస్తున్నారని వాపోయారు. అధికారులు టిడిపి నాయకులకు లొంగిపోతున్నారన్నారు. నోడల్ అధికారి, ఎంపిడిఒ, హౌసింగ్ ఎఇలకు దళితులు సమస్యలు విన్నవించారు. తహశీల్దార్ ఇంద్రసేన మాట్లాడుతూ దళితులకు భూమి పట్టాలు ఇచ్చే విధంగా చూస్తానన్నారు. జన్మభూమి కార్యక్రమాలు ముగిశాక మొదటగా ఈ సమస్యనే పరిష్కరిస్తానన్నారు. ఎవరెవరికి భూ పట్టాలు ఇవ్వాలో సర్వే చేసి పైఅధికారులకు నివేదిక పంపుతామన్నారు. వృద్ధులకు పింఛన్లు, హౌసింగ్ లోన్లు మంజూరు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలో మొట్టమొదటిసారిగా జన్మభూమిలో దళితులకు పట్టాలు ఇస్తామని సిపిఎం నాయకులతో చర్చించి తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటేష్, సుబ్రమణ్యం, మునెయ్య, మురగయ్య, చంద్రయ్య, కృష్ణయ్య, మోహన్, భాస్కర్, మునిరత్నం, తదితరులు పాల్గొన్నారు.


వెత్తలతడుకు దళితులకు న్యాయం చేయాలని ర్యాలీ చేస్తున్న దృశ్యం, అధికారులను నిలదీస్తున్న సిపిఎం నాయకులు నాగరాజు

స్కావెంజర్లకు ఇళ్లపట్టాలివ్వండి

ఎమ్మెల్యేను నిలదీసిన సిపిఎం నేతలు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ ప్రతినిధి

బలవంతపు అభివృద్ధి వద్దని, అధికారులకు, పాలకులకు చిత్తశుద్ధి ఉంటే స్కావెంజర్స్ కాలనీ వాసులకు పట్టాలిచ్చి, ఇంటి నిర్మాణాలకు రూ. 5లక్షల చొప్పున రుణాలు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కందారపు మురళి జన్మభూమి సభలో అధికారులను, పాలకులను నిలదీశారు. తిరుపతి స్కావెంజర్స్ కాలనీలో నిర్వహించిన జన్మభూమి- మావూరు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరికిరణ్, తుడా చైర్మన్ నరసింహయాదవ్‌లు హాజరయ్యారు. స్కావెంజర్స్ కాలనీలో పేదలకు ఆధునిక హంగులతో అపార్టుమెంటు కట్టిస్తామని చెబుతున్నా స్థానికులు వద్దంటూ ఆటంకాలు కలిగిస్తున్నారంటూ పెదవి విరిచారు. తమ మాట వింటే స్కావెంజర్స్ అందరికీ పెద్ద భవంతిని కానుకగా ఇస్తామంటూ మభ్యపెట్టేందుకు ప్రయత్నించారు. స్థానికులు తమ అభిప్రాయాలను చెప్పేందుకూ అవకాశం ఇవ్వకుండా ఏకపక్షంగా నియంతృత్వ ధోరణితో వ్యవహరించారు. దీంతో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కందారపు మురళి, నగర కార్యదర్శి టి సుబ్రమణ్యం గొంతెత్తారు. అభివృద్ధికి తాము అడ్డుకోవడం లేదని అయితే ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా బలవంతంగా కార్మికులను ఖాళీచేయించాలని చూడటం సబబుకాదని హితవు పలికారు. మల్టీస్టోర్ బిల్డింగ్‌లంటూ అమాయకులైన కార్మికులను మభ్యపెట్టి స్కావెంజర్స్ కాలనీని స్వాధీనం చేసుకునే ప్రయత్నాన్ని విరమించుకోవాలన్నారు. స్వచ్ఛనగరాల్లో తిరుపతి 9 వ స్థానంలో నిలిచిందంటే దానికి కారణం పారిశుధ్యకార్మికులలేనన్న విషయాన్ని మరవరాదని గుర్తు చేశారు. వారి సమస్యలపట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలని, కమ్యూనిటీ హాల్‌ను నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్మికులు, సిపిఎం నేతలు జన్మభూమి సభలో అధికారులు, ఎమ్మెల్యేను నిలదీయడంతో నీళ్లునమిలారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్ లక్ష్మి, రాధాకృష్ణ, టి రాధ, సుజాత, ఉమ, రజిని, శ్రీనివాసులు, ఎన్‌డి శ్రీను పాల్గొన్నారు.

జన్మభూమిపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జన్మభూమి, మా ఊరు కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. అనంతరం ఎసిసి, ఎన్‌ఎస్‌-ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో ఓడిఎఫ్‌పై సిటిఆర్ నెత్తం గ్రామంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు